RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :329 గురువారం , మార్చి 26 , 2026, పేజీలు -20 వెల :5/-

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు.



# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

## డిప్యూటి సీఎం భట్టికి కెటిఆర్ వినతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్య మంత్రిని కలిసి ఒక లేఖను - మిగతా2లో



# ఇరాన్ పై యుద్ధం గెలిచాం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంత మొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇక పై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. - మిగతా2లో

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారు. - మిగతా2లో



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28 లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల - మిగతా2లో




# దమ్ముంటే సిద్దిపేటలో తన పై పోటీ చేయాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. - మిగతా2లో



# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్ బై

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. - మిగతా2లో



# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు - మిగతా2లో

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ- మిగతా2లో



# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ - మిగతా2లో

# కడియం శ్రీహరి నిజాయతీ గల నాయకుడు కాదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్ చేసిన పల్లా... దేవాదుల ఎత్తిపోతల పథకం సృష్టికర్తను తానేనని కడియం చెప్పుకోవడం హాస్యాస్పదమని - మిగతా12లో



## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

-మొదటిపేజీ తరువాయి

సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి.

## ఇరాన్ పై యుద్ధం గెలిచాం

-మొదటిపేజీ తరువాయి

'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

## పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

-మొదటిపేజీ తరువాయి

జామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాం దోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

-మొదటిపేజీ తరువాయి

1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీంచి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహా రావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తయి.. ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వీలైనంత త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఖైరతాబాద్‌లో 5 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టేందుకు శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. చిన్న చిన్న రిపేర్ల కారణంగా వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇంకా లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీని దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీలు చెప్పే వారికే ఇళ్లు ఇస్తామంటున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. అల్లుడు వస్తే ఏడుంటడు, బిడ్డ వస్తే ఏడుంటడు అని గతంలో మాట్లాడిన కేసీఆర్.. గత పదేళ్ళలో అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ అధినేతపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సైతం కాలం చెల్లడంతో అవి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు.

# దమ్ముంటే సిద్దిపేటలో తన పై పోటీ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ నిర్వహణ పై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యనించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. కార్పోరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్ బై

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దేనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా-ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్దే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు.

## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యల కేసు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# వంట గ్యాస్ అక్రమ విక్రయాలపై తీవ్ర ఖండన

**- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**
**-బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కురిమెల్ల శంకర్**

కొత్తగూడెం, తేదీ:25 మార్చి (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ కురిమెల్ల శంకర్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు అందాల్సిన గ్యాస్‌ను కొంతమంది ఏజెన్సీలు అధిక ధరలకు విక్రయించడం అనేది ప్రజలపై నేరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గృహ అవసరాల కోసం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇవ్వాల్సిన గ్యాస్‌ను నిల్వచేసి, కొరత ఉన్నట్లు చూపిస్తూ అధిక ధరలకు విక్రయించడం పూర్తిగా చట్ట విరుద్ధమని అన్నారు. ఇటువంటి చర్యలు పేద మరియు మధ్య తరగతి కుటుంబాలపై తీవ్రమైన భారం మోపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాల ఉల్లంఘనపై హెచ్చరిక అత్యావసర వస్తువుల చట్టం మరియు వంట గ్యాస్ సరఫరా నియంత్రణ నిబంధనల ప్రకారం అక్రమ నిల్వ, అధిక ధరలకు విక్రయం నేరమని గుర్తు చేస్తూ, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి డిమాండ్లు కురిమెల్ల శంకర్ ప్రభుత్వాన్ని కోరుతూ: గ్యాస్ ఏజెన్సీలపై తక్షణ తనిఖీలు చేపట్టాలి. అక్రమంగా గ్యాస్ విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలి. బాధ్యుల లైసెన్సులు రద్దు చేయాలి. సరఫరా విధానంలో పారదర్శకత తీసుకురావాలి. ప్రజలకు పిలుపు గ్యాస్ అక్రమ విక్రయాలు గమనించినప్పుడు ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముగింపు వంట గ్యాస్ అక్రమ విక్రయాలు కొనసాగితే ప్రజల జీవనం మరింత కష్టాల్లో పడే ప్రమాదం ఉందని, అధికారులు వెంటనే



స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కురిమెల్ల శంకర్ డిమాండ్ చేశారు

# మెరుగైన వైద్యం కొరకు నా వంతు సహాయం

**-లబ్ధిదారునికి ఎల్.ఓ.సి.అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

దేవరకద్ర నియోజవర్గంలోని చిన్న రాజంపూర్ గ్రామానికి చెందిన గొల్ల రాజేందర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మెరుగైన వైద్య సహాయార్థం తన సిఫారసు ద్వారా మంజూరైన 75000 విలువగల ఎల్.ఓ.సిని షాద్ నగర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్లు, కానుగ అనంతయ్య, నందకిషోర్ చెట్ల నరసింహ, మహదేవ్పూర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కమ్మదనం సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సిములు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# జగిత్యాలలో కాంగ్రెస్‌కు భారీ షాక్







**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా**
**-కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 25, (తెలంగాణ పత్రిక )

మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని "విధి లేని పరిస్థితుల్లో" వదులుకుంటున్నానని తెలిపారు. ఇందిరా భవన్ నుంచి జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడకన వెళ్లి పూజలు చేసిన అనంతరం, బండారి గార్డెన్‌లో కార్యకర్తల మధ్య తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కన్నీళ్లు పెట్టుకుని, జీవన్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేశారు. "ఇంకా ఎంతకాలం అవమానాలు భరించాలి?" అంటూ ప్రశ్నించిన ఆయన, పార్టీ లో తనను నిర్లక్ష్యం చేశారని, కార్యకర్తల హక్కులు కాపాడలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మార్కెట్ కమిటీ నియామకాల విషయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు జరిగినప్పటికీ, పార్టీ నాయకత్వం స్పందించలేదని ఆరోపించారు. "కార్యకర్తలు బలి అవుతుంటే అండగా నిలవని పార్టీ లో ఎలా కొనసాగాలి?" అని నిలదీశారు. 1984లో కాంగ్రెస్‌లో చేరిన జీవన్ రెడ్డి, ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీలతో గెలిచిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ప్రజల కోసం పోరాటం చేశానని తెలిపారు. "ఆత్మగౌరవం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇకపై నా హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తా" అని స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం కాంగ్రెస్ కండువా తీసి, ఆకు పచ్చ కండువా ధరించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. భారీ స్థాయిలో రాజీనామాలు జీవన్ రెడ్డి వెంట నడుస్తామని ప్రకటిస్తూ, జిల్లా స్థాయి నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా నాయకులు సహా వందలాది మంది పార్టీకి రాజీనామాలు చేశారు. "జీవన్ రెడ్డి ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటాం" అంటూ కార్యకర్తలు మద్దతు తెలిపారు. కొందరు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


# సీఐ జానకిరామ్ రెడ్డిని కలసిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పోలీస్ స్టేషన్ కు ఇటీవల నూతనంగా వచ్చిన సీఐ జానకిరామ్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి (రాజు రెడ్డి), తుమ్మ నరసింహ, మీసేవా మల్లేష్, నూకం శేఖర్ లు కలసి శాలువ తో సన్మానం చేయడం జరిగిందని మీడియా కు తెలిపారు. సీఐ ని కలిసిన వారిలో పుట్ట పాండు, పురుషోత్తం, సురేష్, సుదర్శన్ ఉన్నారు...

# కన్నీరు కారుస్తున్న.. కల్వల కల్పతరువు





**-ఏండ్లు గడుస్తున్న ఏవుసానికి తప్పని తిప్పలు..**
**-కల్వల ప్రాజెక్ట్ గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి,మార్చి 25 ( తెలంగాణ పత్రిక )

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామ శివారులో గల కల్వల ప్రాజెక్ట్ గత మూడు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవాహ వేగానికి తట్టుకోలేక మత్తడి ధ్వంసం కాగా, కల్వల ప్రాజెక్ట్ ఆయకట్టు ఆధారిత గ్రామాలైన కల్వల, వీణవంక, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులు,వాగు ఆదారిత గ్రామాలైన మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, లస్మక్క పల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల చెందిన రైతులు, చెరువులో మోటర్ల ద్వారా కాచాపూర్, గద్ధ పాక రైతులు సైతం సాగునీరు వినియోగించుకుని, పంటలు పట్టించుకోవడం జరుగుతున్న సందర్భంలో, మూడు సంవత్సరాలుగా పసల్ కు రెండుసార్లు తాత్కాలిక కరకట్టను రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, పంటల సంరక్షణకై ఎకరాకు 1000 చొప్పున దాదాపుగా 150 ఎకరాల రైతులు వసూలు చేసుకుని, తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది. ఈ పసల్లో కూడా రెండు పర్యాయాలు తాత్కాలిక కట్ట నిర్మించిన వరద ప్రవాహానికి కొట్టుకపోగా, పొట్ట దశలో చేతికి అంది వచ్చిన వరి పంట పొలాలను రక్షించుకోవాలని ఉద్దేశంతో, మల్లీ ఎకరాకు 1000 చొప్పున వసూలు చేసి, మార్చి 24 మంగళవారం రోజున జెసిబి,ట్రాక్టర్ల సహాయంతో స్వచ్ఛందంగా కట్ట నిర్మాణం చేపట్టి పంట పొలాలకు నీళ్లు తెచ్చుకుంటున్నారు. గత మూడు ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తూ అన్నదాతలను ఆగం చేస్తున్నారు. మత్తడి కొట్టుకపోయిన కొన్ని రోజులలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి కలెక్టర్, ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ప్రస్తుత కేంద్ర సహాయ హోం మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా ప్రాజెక్టును సందర్శించి, నిధులను ఏర్పాటు చేసిన మరమ్మత్తులకు నోచుకోకపోవడం శోచనీయం. రైతుల సాగునీటి బాధలను స్వయంగా చూసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రైతు సమస్యలను ప్రస్తావిస్తూ, కల్వల ప్రాజెక్టును రీడిజైన్ చేసి పనులు ప్రారంభించాలని స్పీకర్ కు విన్నవించరు. కల్వల ప్రాజెక్ట్ మానకొండూరు నియోజకవర్గంలో ఉన్నది కాబట్టి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి, కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణానికి పురుడు పోసి,



ఆగమైపోతున్న అన్నదాతలను రక్షించాలని, కల్వల ప్రాజెక్ట్ ఆధారిత గ్రామాల అన్నదాతలు చేతులెత్తి అర్థిస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై వీణవంక పోలీసుల ఉక్కు పాదం

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**



వీణవంక ప్రతినిధి, మార్చి 25 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో బుధవారం ఉదయం హనుమాన్ గుడి దగ్గర అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న 2 ట్రాక్టర్ల ,1.డ్రైవర్ కమ్ ఓనర్ అయిన పూదరి సంతోష్ కోర్కల్ గ్రామం,2.సంపంగి రాములు కోర్కల్ గ్రామం డ్రైవర్ ,3.పెరిమల్ల రాజయ్య కోర్కల్, ఓనర్ అనువారిని పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ల నంబర్స్ 1. టీజీ 02టీ 3617,2.టీజీ 02 టీ 1851 లను సీజ్ చేయనైనదని, వీణవంక మండల మానేరు గ్రామాల తీరాల నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే, చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, ట్రాక్టర్ యజమానులను వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ముధోల్:25మార్చ్(తెలంగాణ పత్రిక)




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో మండలం లోని ఎడ్ బిడ్ ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్లు ప్రిన్సిపాల్ బి.ప్రవీణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు మొదటి విడతలో సీట్లను సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల నుండి అత్యధిక సీట్లను సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజ

-గురుకుల పాఠశాలకు 14మంది విద్యార్థుల ఎంపిక




పాపన్నపేట, ప్రతినిధి మార్చి 25:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రిజల్ట్స్ మంగళవారం సాయంత్రం ప్రకటించడంతో శ్రీ విద్య పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 14మంది విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ కు అర్హత సాధించారు. కాగా పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాయగా 14మంది విద్యార్థులు ర్యాంకు సాధించడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు దుర్గ. సునీత. అనురాధ. షీలా. విలాస్. జ్యోతిరాజ్ ప్రధాన్ లు పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా .,కరస్పాండెంట్ లు నిటలాక్షప్ప. సుమన్, లు అభినందించారు. ప్రతి ఏటా తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లలో ఇలాంటి ఫలితాలు పునరావృతం కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

-మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి.



వీణవంక ప్రతినిధి, మార్చి 25( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరె చంద్రయ్య 24మార్చి మంగళవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు మరణించగా, అట్టి విషయాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి నేడు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కుటుంబానికి 5000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తనవెంట వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గ్రామ ప్రజలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు, చండి యాగం

-ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ గీతామూర్తి.



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 25.

పోతంగల్ మండల కేంద్రంలోని శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని పురాతనమైన శ్రీరామ ఆలయంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె చేతుల మీదుగా బిజెపి నాయకులతో కలసి ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసి చండీయాగం, విష్ణుయాగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మందిర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ శ్రీరామ్ మహారాజా బ్రహ్మశ్రీ శ్రీనివాస్ బ్రహ్మశ్రీ గజానన్ వారి నేతృత్యంలో వేద పండితులు సతీష్ ఆనంద్ మహారాజ బ్రహ్మశ్రీ రాజ్ మహారాజులు ఘనంగా మందిరంలో హోమాలను నిర్వహించారు. అనంతరం జాతీయ మెంబర్ గీతా మూర్తికి బిజెపి నాయకులు పబ్బ శేఖర్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్బ శేఖర్ శ్రీకార్ మహారాజ్, శేఖర్ సెట్ గంధపు హన్మాండ్లు పగాల నవీన్ రాజు నాగయ్య గంగారం గ్రామ పెద్దల కిషన్ రావు కృష్ణవేణి లలిత శర్మ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 25.

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామానికి చెందిన డప్పు గంగాధర్ అనే యువకుడు పోతంగల్ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో తలకు బలమైన గాయం కావడం జరిగిందని బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ కు డప్పు గంగాధర్ మిత్రుడు విశ్వనాధ్ స్థానిక సర్పంచ్ భాస్కర్ గ్రామ యువకుడు ఈశ్వర్ కలిసి సమాచారం అందించడంతో సీతాల రమేష్ ఫోన్ స్టేటస్ లో ఆయన చికిత్సకు సంబంధించిన వివరాలను పెట్టుకోవడంతో ఫోన్ పే ద్వారా 25వేల 500 రూపాయలు జమ కావడం జరిగిందన్నారు.ఆ డబ్బులను నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న గంగాధర్ సతీమణికి స్థానిక సర్పంచ్ ఉదయభాస్కర్ తో పాటు సీతాలే రమేష్ ఆయన మిత్రులు కలిసి అందజేశారు. వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని స్థానిక సర్పంచ్ అతని క్లాస్ మెంట్ విశ్వనాధ్ ఈశ్వర్ లకు ఆర్థిక సాయం అందించినందుకు గాను వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్



జంగం శివకుమార్ దుర్గి గోపాల్ దుక్రి బజరంగ్ ఈశ్వర్ సందీప్ నీరడి రవి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 25

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ములుగు నియోజకవర్గంకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 72.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు. అలాగే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో



వెంకటేష్, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ సలీం, డిటి నితీష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కొరత పై అసత్య ప్రచారాలు చేస్తే కఠినచర్యలు

-కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, మార్చ్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో పెట్రోల్ కొరత లేదని, కొరత ఉందని అసత్య ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. కామారెడ్డి జిల్లాలో పెట్రోల్ కొరత లేదని, కొరత ఉందని అసత్య ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం నుంచి పెట్రోల్ కొరత ఉందని, బంకులు మూసివేస్తారని జరుగుతున్న ప్రచారంపై ఎస్పీ స్పందించారు. జిల్లాలో అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురై బంకుల వద్దకు చేరుకోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, సాధారణ పంపిణీకి ఇబ్బందులు ఎదురవుతుందన్నారు. సోషల్ మీడియా (Social Media)లో వస్తున్న వదంతులను నమ్మి ఫుల్ ట్యాంక్ నింపడానికి, నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దన్నారు. దానివల్ల అత్యవసరం అయిన వారికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజలు అనవసర ప్రచారాన్ని నమ్మి వదంతులను షేర్ చేయవద్దని కోరారు.



# ఎండల తీవ్రత నేపథ్యంలో అంగన్వాడీల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలి ఐఎఫ్టీయూ

కొత్తగూడెం,ఆర్ సి , మార్చి 25:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీ కేంద్రాలలో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం డిడబ్ల్యుఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పాషా గారికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35,700 అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయని, దాదాపు 60 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని, లక్షలాది చిన్నారులు చదువుకుంటున్నారని నాయకులు తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగి ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వడదెబ్బ వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఎండలను దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీలలో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని తెలిపారు. ఆందోళనల ఫలితంగా అక్కడ ఈ డిమాండ్ సాధ్యమైందని, తెలంగాణలో కూడా ఇలాంటి చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. ఇప్పటికే వాతావరణ మార్పుల కారణంగా వడగండ్ల వర్షాలు, బలమైన గాలులు సంభవిస్తున్నాయని, ఈ పరిస్థితులు చిన్నారుల ఆరోగ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కేంద్రాలలో ఒంటిపూట తరగతులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యన్ సంజీవ్, కోశాధికారి కామ్రేడ్ మోత్కూరి మల్లికార్జునరావు, నాయకులు లిక్కీ నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్నగూడెం భూ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు

– జేసీ హామీతో ఆదివాసీల నిరాహార దీక్ష విరమణ

కొత్తగూడెం ఆర్ సి , మార్చి 25 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో నెలకొన్న భూ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. ఈరోజు నిర్వహించిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కీలక హామీలు ఇవ్వడంతో, గత 10 రోజులుగా కొనసాగుతున్న ఆదివాసీల ఆత్మగౌరవ నిరవధిక నిరాహార దీక్షను విరమించారు. సమావేశంలో అధికారులు వెల్లడించిన ప్రకారం, సర్వే నెంబర్లు 30, 36, 39లలో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి అర్హుడికి న్యాయం చేయాలని నిర్ణయించారు. పట్టాలు లేని వారికి పట్టాలను మంజూరు చేయడం, పట్టాలు ఉన్నా భూమి లేని వారికి భూమిని గుర్తించి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇక తాత ముత్తాతల కాలం నుంచి సాగులో ఉన్న భూములకు కూడా హక్కులను గుర్తించి పట్టాలు ఇవ్వాలని నిర్ణయించారు. గిరిజనేతరుల వద్దకు వెళ్లిన గిరిజన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, అర్హులైన గిరిజనులకు పట్టాలు మంజూరు చేయనున్నట్లు అధికారులు హామీ ఇచ్చారు. సర్వే నెంబర్లలో బై నెంబర్లు ఉన్నా లేకపోయినా సంబంధం లేకుండా, అర్హులైన వారందరికీ భూమిని గుర్తించి కేటాయించనున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి గ్రామంలో ప్రత్యేక సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వే గ్రామసభ నిర్ణయాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించబడుతుందని, ప్రతి అంశాన్ని ప్రజల ముందుంచి నిర్ణయాలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారుల హామీలతో సంతృప్తి చెందిన రామన్నగూడెం గ్రామ ఆదివాసీలు, తమ 10 రోజుల నిరవధిక నిరాహార దీక్షను ఈరోజు విరమిస్తూ, సమస్యల పరిష్కారానికి ఆశాభావం వ్యక్తం చేశారు.



# బాలికల ఆరోగ్య రక్షణకు ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాంపులూ

-వైద్య శిబిరం ఏర్పాటు ద్వారా గైనకాలజీ. సమస్యలపై బాలికలకు చికిత్సలు, అవగాహన

-మెనూ పగడ్బందీగా అమలు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 మార్చి

జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అమలును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో కస్తూరిబా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు., పాఠశాల పరిసరాల్లో



పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఆరోగ్య శిబిరం నిర్వహించి బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్సలు అందించడం తోపాటు , బాలికల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహనకల్పిస్తున్నామన్నారు. శిబిరాల ద్వారా చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉచితంగా చికిత్స మరియు అత్యున్నత వైద్య సేవలుఅందిస్తున్నామన్నారు. కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినిల విద్యా సామర్థ్యాలు



సంతృప్తినిచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన మెనూ పగడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు. డి.సి. హెచ్ఎస్ శివదయాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పౌష్టిక ఆహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్ ,కంటి సమస్యలు, నెలసరి సమస్యలు గుర్తించి వారి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 216 మందికి పరీక్షలు పూర్తయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు హెల్త్ క్యాంప్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలీ

-జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 మార్చి

03 నెలల నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీ విషయంలో పారదర్శకత జవాబుదారుతనం పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన



ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా




ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డీఎం సివిల్ సప్లై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలీ

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 మార్చి

సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డ్ దగ్గరగా ఉన్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పెండింగ్ ఉన్న రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్



రికార్డులను, ఆన్‌లైన్ రికార్డులను, వెయింగ్ యంత్రాల రిసిప్ట్‌లను పరిశీలించారు. మూడు నెలల బియ్యం సరఫరా గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగదీష్,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విబికేను వెంటనే తొలగించాలి

# లక్ష్మీదేవిగూడ గ్రామ పొదుపు సంఘాల మహిళల డిమాండ్

-తీర్మాన కాపీలతో ఎన్నిసార్లు విన్నవించినా వీబీకే ను తొలగించని పై అధికారులు

-కార్యాలయంలోని ఓ ధికారి(సీసీ)అండదండలతోనే తొలగింపు ఆగుతుందంటున్న మహిళలు

వేములపల్లి,మార్చి 25( తెలంగాణ పత్రిక):-

వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం స్థానిక వీబీకేను(విలేజ్ బుక్ కీపర్)తొలగించాలని గ్రామంలోని పలు పొదుపు సంఘాల మహిళలు డిమాండ్ చేశారు. బుధవారం మహిళలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముత్యాల సరితను 2018లో పొదుపు సంఘాల మహిళా లీడర్లు అంతా కలిసి ఆమెను "విలేజ్ బుక్ కీపర్(వీబీకే)"గ ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకున్న కొన్నిరోజుల వరకు బాగానే అందరిని కలుపుకుని పోయిందని కొన్ని రోజుల తరువాత తన ఇష్టారీతిన వ్యవహరించడం మొదలు పెట్టిందని చెప్పుకొచ్చారు. పలుమార్లు సంఘ బంధం ఆధ్వర్యంలో కొనబడే ధాన్యం కొనుగోలును కొన్ని గ్రూపులను కలుపుకుని వారితో అన్ని పనులు సమానంగా చేపించుకుని కొనుగోలు ద్వారా వచ్చిన లాభాలను సమానంగా ఇవ్వకుండా నయానో బయనో ఇచ్చి చేతులు దులుపుకునేదని ఇదేమిటని అడగబోయే సరికి బూతులతో ఎదురు దాడి చేసేదని అన్నారు. సంఘ బంధం నుండి కొంత డబ్బును డ్రా చేసి ప్రభుత్వం వారు ఇచ్చే కోడి పిల్లలను కొనుగోలు చేసి సంఘ మహిళలకు ఇవ్వకుండా సంఘాలకు సంబంధం లేని వారికీ వక్కింటికి 110రూపాయలకు విక్రయం చేసిందన్నారు. ఒక సభ్యుర్యాలని ఎలాంటి తీర్మానం లేకుండా కార్యదర్శిగా ఎన్నుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామంలోని పలవురు వృద్దులు తమకు ఒక గ్రూపు ేయవలసిందిగా ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెట్టి ఏకపక్షంగ వ్యాహరిస్తుందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలులో కొంత అవకతవకలు జరుగుతున్నాయని ప్రశ్నించిన స్థానిక రైతులపై అక్రమంగా కేసుపెట్టి తమ బిల్లులు ఆపిందన్నారు. శ్రీ రామలింగేశ్వర సంగం సభ్యులకు బ్యాంకు లోన్లు ఇప్పించకుండా ఆపడం జరుగుతుందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈమె ఆగడాలు చాలావరకు ఉన్నాయని అందుకే ఆమెను తొలగించాలని గ్రామంలోని మెజార్టీ సంఘాలు తీర్మానం చేసి పీడీలకు మెమోరండం అందించివెళ్లి తమ సమస్యలు చెబుతూ ఉండగా మహిళలు అని చూడకుండా బయటకు వెలుతారా



లేకుంటే గెంటించమంటారా అని అన్నారని తమ బాధను వెళ్ళబుచ్చారు. జిల్లా కలెక్టర్ కు విన్నవించిన లాభం లేకుండా పోయిందన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలోని ఓ అధికారి(సీసీ హోదాలోని)అండదండలతో తన పలుకుబడిని ఉపయోగించి తన తొలగింపు వ్యాహారాన్ని ముందుకు సాగకుండా చేస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలో స్థానిక ప్రజా ప్రతినిధి తన పలుకుబడిని ఉపయోగించి రాజకీయ నాయకుల వద్దకు తీసుకువెళ్లి అధికారులకు నిలుపుదల ఆపేల చెప్పిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తపరిచారు. ఇకనైనా పై అధికారులు స్థానికంగా విచారణ జరిపి సదరు విబికేను తొలగించాలని డిమాండ్ చేశారు.

## అనంతారంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ




ఇల్లంతకుంట, మార్చి 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని శ్రీ సీతారాముల శివాంజనేయ దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే గణపతి పూజలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గ్రానైట్‌తో తయారు చేసిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. గ్రామం మరియు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దర్శించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన అనుపురం రంగాచారి, ఎంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అనుపురం విశ్వరూప చారి--అరుణ, అనుపురం భాస్కరాచారి--సురేఖ, అనుపురం షణ్ముఖ చారి--అనిత, అనుపురం అశోక చారి--వందనాలు కలిసి ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేశారు. వేద పండితులు చెరుకు పవన్ శర్మ, శేషం మురళీ మోహన చార్యులు, శ్రీహర్ష, శ్రీచక్ర ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, హనుమాన్ మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

## పెన్షన్ చట్టం రద్దు చేయాలి



ఇల్లంతకుంట, మార్చి 25 తెలంగాణ పత్రిక

లోకసభలో ఆమోదం పొందిన పెన్షనర్లకు సంబంధించిన యాక్ట్--2025ను వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఇల్లంతకుంట మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు బుధవారం తహసిల్దార్ ఎంఎ ఫారుక్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు టి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ, యాక్ట్--2025 అమలులోకి వస్తే పెన్షన్ దారుల ఆర్థిక భద్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని పునఃపరిశీలించి, అమలును నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ కట్ట నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాజయ్య, ఉపాధ్యక్షులు జలపతి రెడ్డి, సాదుల అరుణ, కోశాధికారి ఎస్. మల్లేశం, సభ్యులు ఎస్. రామయ్య, చిట్టి బాల్‌రెడ్డి, కే. మోహన్ రెడ్డి, మైసయ్య, షాబుద్దీన్, శ్రీహరి, పి. వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన విశ్రాంతి ఉద్యోగులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట తహసీల్దార్ కు విశ్రాంతి ఉద్యోగులు డిఎ పిఆర్సి యధావిధిగా కొనసాగించాలని




వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ మేము ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఉద్యోగ భద్రతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కల్పించబడిన ఆర్థిక లావాదేవీలు డిఎ పిఆర్సి మాకు ఇస్తున్నారు కానీ ఇటీవల పార్లమెంట్ లో 1.1.2026 సంవత్సరం కన్నా ముందు పదవి విరమణ పొందినా విశ్రాంతి ఉద్యోగులకు ఎలాంటి డిఎ పిఆర్సి వర్తించవని మీరు తీర్మానం చేశారు ఆలా కాకుండా పాత పద్ధతిలోనే అనగా గతంలో ఏవిధంగా ఉన్నాయో ప్రస్తుతం కూడా డిఎ పిఆర్సిలు వర్తించేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకార్తీ మల్లేశం ఉపాధ్యక్షులు దేవోల లింగం శనిగరం పురుషోత్తం ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రయ్య ఆర్థిక కార్యదర్శి భోజన్న గారీ రాజనర్సయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి మందుల సిద్ధిరాములు ప్రచార కార్యదర్శి మైలారం సత్తమ్మ జిల్లా కౌన్సిలర్ బార ధనరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టంపల్లి రాజయ్య ప్రచార కార్యదర్శి ఆర్ లచ్చయ్య సభ్యులు శనిగరం ఆనందం ఎస్ విజయలక్ష్మి జే నర్సయ్య డి రాజనర్స్ ఆర్ లచ్చయ్య ఎం రాములు ఆర్ దశరథం జి హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి'

**-ఎమ్మెల్యే ని కలిసిన కటకం రమేష్**

చండూరు తెలంగాణ పత్రిక 25



విశ్వబ్రాహ్మణుల వృత్తి, ఉపాధి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ ప్రతినిధులు బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి విన్నవించారు. సంక్షేమ పథకాల అమలు, వృత్తిదారుల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. అనంతరం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలను కలిసి శాసనమండలి సమావేశాల్లో తమ సమస్యలను ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా లక్ష్మయ్య

ముధోల్:25మార్చ్(తెలంగాణ పత్రిక)




ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పీ. లక్ష్మయ్య బుధవారం బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయన ను స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులు అన్ని వసతులతో పాటు విద్యాబోధన మెరుగుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి ప్రిన్సిపల్ మహమ్మద్ మీరాజ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం

**-తిప్పాపూర్‌లో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ**



భిక్కనూరు మార్చి 25 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )


భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలో బుధవారం మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపరి భీమ్ రెడ్డి హాజరయ్యారు. మహిళా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయంగా ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గతంలో మహిళా సంఘాలకు సరైన వసతులు లేక సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే గ్రామాలవారీగా మహిళా సమాఖ్య భవనాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా,రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మహిళా గ్రూపులకు పావలా వడ్డీ రుణాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో తిప్పాపూర్ గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి,ఉప సర్పంచ్ జీవన్,ఐకేపీ సాయిలు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు అధికారులను కోరారు.

# భిక్కనూరు మండల పరిషత్ లో రికార్డుల పరిశీలనకు అనుమతి

**-ఆర్టీఐ కార్యకర్త పోరాటం సఫలం..**

భిక్కనూరుమార్చి 25(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో పారదర్శకత దిశగా అడుగులు పడ్డాయి. సమాచార హక్కు చట్టం-2005 ను అనుసరించి కార్యాలయ రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మొదటి అప్పీలేట్ అధికారి అనుమతి మంజూరు చేశారు. స్థానిక ఆర్టీఐ కార్యకర్త బుర్ల శ్రావణ్ కుమార్ పట్టుదలతో సాగించిన ఈప్రక్రియ చివరకు రికార్డుల పరిశీలనకి దారితీసింది. గతంలో శ్రావణ్ కుమార్ మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన కొన్ని కీలక అంశాలపై పౌరసమాచార అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే, సదరు అధికారి అందించిన సమాధానం అసంతృప్తికరంగా ఉండటంతో ఆయన వెనక్కి తగ్గలేదు. సమాచార హక్కు చట్టంలోని నిబంధనల ప్రకారం, మార్చి 17న మొదటి అప్పీలేట్ అధికారికి శ్రావణ్ కుమార్ అప్పీల్ చేశారు. తనిఖీ ఈ అప్పీల్‌ను విచారించిన మొదటి అప్పీలేట్ అధికారి,పౌర సమాచార అధికారి ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందలేదు. బాధ్యతాయుతమైన పౌరుడికి సమాచారం పొందే హక్కు ఉందని గుర్తిస్తూ, ఏప్రిల్ నెలలో నిర్దేశించిన తేదీన కార్యాలయ రికార్డులను స్వయంగా పరిశీలించేందుకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా ఆర్టీఐ దరఖాస్తులకు కార్యాలయాల నుంచి మొక్కుబడి సమాధానాలు రావడం చూస్తుంటాం కానీ, భిక్కనూరు మండల పరిషత్ పరిధిలో రికార్డుల పరిశీలనకు అనుమతి లభించడం విశేషం. ఇది స్థానిక పాలనలో జవాబుదారీతనాన్ని పెంచడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టేందుకు,పారదర్శకమైన పాలనను ప్రజలకు అందించేందుకు దోహదపడుతుందని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు. "సమాచారం అందించడంలో జాప్యం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ ఘటన



మరోసారి నిరూపించింది. ఏప్రిల్‌లో జరిగే ఈ రికార్డుల పరిశీలన ద్వారా పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది." అని శ్రావణ్ కుమార్ ఆర్టీఐ కార్యకర్త తెలిపారు.

# ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

పేదలను ఆదుకోవడమే లక్ష్యమని,గూడు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం నా వంతు సహాయసహకారాలు అందిస్తానని వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము..రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ. పేదలను





ఆదుకోవడమే లక్ష్యమని, గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు...

# రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను సరికాదు

**-।కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, బడ్జెట్ సవరించి కనీసం 20% నిధులు విద్యరంగానికి కేటాయింపు చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని ,యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్. టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ.భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో అసెంబ్లీ సందర్భంగా ప్రజా పాలన పేరుతో పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం SFI విద్యార్థి నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసింది.అర్ధరాత్రి ఇండ్లకు ,హాస్టల్స్ కు,యూనివర్శిటీలకు పోలీసులను పంపి నిందితులు లాగా అక్రమంగా అరెస్ట్ చేశారు. వందలాది మంది నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో అర్ధరాత్రి నుండి అరెస్ట్ చేయడాన్ని, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఖండించారు.రాష్ట్రంలో సుమారు 9500 పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజులు పెండింగ్ ఉన్నాయని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు ,కెజిబివిలు 70% అద్దె భవనాలలో నడుస్తున్నాయని, యూనివర్శిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ. చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, తరగతులు పేదలు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు కూడా 218 కోట్లు పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా.తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు .ఈ సమస్యలు పరిష్కారం చేయమంటే రేవంత్ రెడ్డి సర్కారు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.వారు నియమించిన విద్యా కమిషన్ రాష్ట్రంలో ఉన్న సమస్యలను ఓపెన్ గా బయట పెట్టిందని ఆయా. సమస్యలు పరిష్కారం కావాలంటే కనీసం 18% నిధులు కేటాయించాలని చెప్పిందని కానీ ఈ వినపడని ప్రభుత్వం ఆ సిఫారసులు పెడ చెవిన పెడుతుందని



అన్నారు.ప్రజాపాలనలో అరెస్టులు ఉండవని చెప్పిన రేవంత్ రెడ్డి నిజమైన ప్రజాపాలన అయితే నిర్బంధ అరెస్టులు ఎందుకని సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు.ఈ అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ అరెస్టులను మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన, జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**-ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం గుండారానికి చెందిన సిద్ధాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభిం చారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్ లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, లబ్ధిదారులకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి






**-వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి





**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ధర్మారం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల(బీఆర్సీ) తయారీ కేంద్రం ప్రారంభం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్(బీఆర్సీ)సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలి.**

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 25 ( తెలంగాణ పత్రిక )



వ్యవసాయ శాఖ అధికారులు రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో 79% ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేశామని, దీనిని 85% వరకు పూర్తి చేసే విధంగా ఎం.ఏ.ఓ, ఏ.ఈ.ఓ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించి రైతుల ఈ-కేవైసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.రైతు బీమా పథకం అమలు పై వ్యవసాయ అధికారులు శ్రద్ధ పెట్టి రైతు మరణించిన తర్వాత త్వరగా సంబంధిత దరఖాస్తు ఫార్వార్డ్ చేస్తూ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అన్నారు. రాబోయే వానాకాలం సీజన్ కు అవసరమైన యూరియా పంపిణీ సజావుగా జరిగేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూడిన బృందాలు గ్రామాలలో పర్యటిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, భూ సారం పెంపుకు చర్యలు, పంట మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో పర్యటన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు తెలియజేయాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ తరపున సంపూర్ణ ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**-జిల్లాఆసుపత్రిసూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 25(తెలంగాణ పత్రిక )



మార్చి 28న శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, ఆర్థోపెడిషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కోటగిరిలో నేడే కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ.వర్ధంతి సభ

**-రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం కార్యదర్శి విట్టల్ గౌడ్ పిలుపు..**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 25.



కోటగిరి మండల కేంద్రంలోని ఉమ్మడి మండలాల గీత కార్మిక కుటుంబాలకు రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం కార్యదర్శి గీతా పరిశ్రమ సహకార సంఘ భవనంలో ఉదయం 10 గంటలకు కామ్రేడ్ ధర్మ బిక్షం 15 వర్ధంతి సభను ఘనంగా నిర్వహించటం జరుగుతుందని గీత కార్మిక కుటుంబాలకు గీత పరిశ్రమ సహకార సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ సభను విజయవంతం చేయాలని గీత కుటుంబాల సభ్యులకు గీతా కార్మిక సంఘాల నాయకులకు ఆయన కోరారు.

# నర్సంపేటలో ఉన్న వేద స్కానింగ్ సెంటర్ ను వెంటనే సీజ్ చెయ్యాలి

**-జిల్లా ఉన్నతాధికారులు వేద స్కానింగ్ సెంటర్ పై చర్యలు చేపట్టాలి**

**-బాధ్యత రహిత్యంగా వ్యవహరించిన సెంటర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-తప్పుడు రిపోర్టు వల్ల బంధువుల్లో ఆగ్రహం**

**-వైద్య ఆరోగ్యశాఖ సూపర్డెంట్ కి వినతి**

**-మాజీ సర్పంచ్ టీజీ ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం విద్యాసాగర్**

నర్సంపేట మార్చి 25 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన ఒక మేజర్ గ్రామ పంచాయతీలో నివసిస్తున్న 17 సంవత్సరాల మైనర్ యువతికి సంబంధించి నర్సంపేటలోని ఒక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌లో జరిగిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ఆ యువతికి కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను నర్సంపేటలోని ఒక ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడి వైద్యుల సూచన మేరకు వేద స్కానింగ్ సెంటర్‌లో పరీక్షలు చేయించగా, అక్కడి డాక్టర్ గర్భం ఉందని తప్పుడు నివేదిక ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నివేదికతో కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారు. అనంతరం, మరింత స్పష్టత కోసం వరంగల్‌లోని మరో స్కానింగ్ సెంటర్‌లో పరీక్షలు చేయించగా, ఆ యువతికి గర్భం లేదని నిర్ధారణ కావడంతో మొదటి నివేదిక తప్పుడు అని తేలింది. ఈ సంఘటన వల్ల యువతి ఆమె కుటుంబం తీవ్రంగా బాధపడటంతో పాటు సామాజికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తప్పుడు నిర్ధారణ వల్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, సంబంధిత స్కానింగ్ సెంటర్ డాక్టర్‌పై పూర్తి స్థాయి విచారణ జరిపించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆరోగ్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమములో దండు రాజు, గోళ్లేన వంశీ, కత్తి చెందు,గిన్నె భాస్కర్, ప్రశాంతి, సంధ్య, మౌనిక, సూరమ్మ, సుమలత పాలుగోన్నారు.

# అభివృద్ధి పనులపైన ప్రత్యేక సమావేశం

ముధోల్:25మార్చ్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు పలు అభివృద్ధి పనుల పైన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ... వచ్చే వేసవి కాల దృశ్య గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నర్సరీ లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. నూతనంగా మంజూరైన వివో బిల్డింగ్స్, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాల ప్రహరీ గోడల పనులు తదితర వాటిపై సమావేశంలో చర్చించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్, హౌసింగ్ ఎ ఈ మనోజ్, ఏపీవో శిరీష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బోధన్‌లో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఏర్పాట్లపై విజ్ఞప్తి



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్.. మార్చ్ 25..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో రాబోయే శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి పండుగలను పురస్కరించుకుని, గుల్ల ప్రాంతంలో శుభ్రత మరియు మౌలిక సదుపాయాలు సమర్థంగా కల్పించాలని మున్సిపాలిటీ కమిషనర్‌ను స్థానిక బీజేపీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా గుల్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, పారిశుధ్య చర్యలు చేపట్టడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్, మాజీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, హన్మండ్లు చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్, BJYM పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతం గౌడ్, నాయకులు దుర్గా ప్రసాద్, చరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. పండుగల సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## మద్యం మత్తులో బస్సు బీభత్సం లారీఎక్స్ప్రెస్ బస్సు డి. 20. మందికి తీవ్ర గాయాలు





తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్. మార్చి 25..

నిజామా బాద్ జిల్లా బోధన్ ఆర్టీసీ ఎక్స్ప్రెస్ లారీ పరస్పరం ఢీకొన్న ఘటనలో నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు మొత్తం బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ బాలా గౌడ్ ఉండడమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. డ్రైవర్ కు నిర్వహించిన ఆల్కహాల్ టెస్టులో 194. పాయింట్ల రీడింగ్ నమోదు కావడంతో ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులకు బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు వారిలో ఒకరికి కాలు విరుగగా మరో ముగ్గురికి దౌడ ఫ్యాక్చర్ అయిందని వైద్యులు తెలిపారు. 33. మంది ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టిన బాధ్యత రహిత్యంపై పర్యవేక్షణ లోపం ఉందని ఆర్టీసీ అధికారులపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టాస్క్ సెంటర్ లో జరుగుతున్న జాబ్ మేళా ను తనీఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-నిరుద్యోగ యువత జాబ్ మేళా ను వినియోగించుకోవాలి.



పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 25 ( తెలంగాణ పత్రిక )

నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్ లో జరుగుతున్న జాబ్ మేళాను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ,నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అనేక నైపుణ్యం కోర్సులలో శిక్షణ అందిస్తూ వెంటనే మంచి ఎం.ఎన్.సి కంపెనీలలో ఉపాధి లభించేలా కూడా చర్యలు చేపట్టామన్నారు. టాస్క్ సెంటర్లో రిజిస్టర్ అయిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ఉపాధి అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జాబ్ మేళా కార్యక్రమాలను టాస్క్ సెంటర్లో రెగ్యులర్ గా నిర్వహిస్తున్నామన్నారు. నేడు వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జాబ్ మేళా వంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టాస్క్ సెంటర్ కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

-4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 25 ( తెలంగాణ పత్రిక )

ఏప్రిల్ 2 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లు, పశు సంవర్ధక పథకాలు, మీల్చ్ అనిమల్స్, పట్టు పరిశ్రమ, సెరికల్చర్, ఉద్యనవన పథకాలు కూరగాయల పెంపకం పథకాలను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు



చేయాలన్నారు. నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు ఏప్రిల్ 2లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in లో నమోదు చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సమృద్ధిగా పెట్రోల్ ,డిజిల్ స్టాక్

-భయంతో అనవసరపు కొనుగోలు చేయవద్దు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 25 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్ ,డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షబుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు.జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ , డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలు సమృద్ధిగా



పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## విద్య వైద్యం ఉపాధి ప్రజలందరికీ హక్కుగా అందెందుకై ఉద్యమిద్దాం





నర్సంపేట మార్చి 25 తెలంగాణ పత్రిక

విద్య వైద్యం ప్రజలందరికీ హక్కుగా అందేందుకై ఉద్యమిధం ఎం లక్ష్మి స్త్రీ సంఘటన పత్రిక ఎడిటర్. సునీత రెడ్డి అడ్వకేట్ . బుధవారం రోజు పిఓడబ్ల్యూ స్త్రీ సంఘటన వరంగల్ జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో విద్యా వైద్యం ఉపాధి ప్రజలందరికీ హక్కుగా అందాలని నర్సంపేటలోని వాసవి ఫంక్షన్ హాల్ లో కూనూరు శోభ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా స్త్రీ సంఘటన పత్రిక ఎడిటర్ ఎం లక్ష్మి అడ్వకేట్ సునీతా రెడ్డిలు హాజరై ఈ కింది విధంగా మాట్లాడటం జరిగినది. మిత్రులారా! ఈనాడున్నా సంక్షోభపు పరిస్థితుల్లో శ్రామిక మధ్యతరగతి కుటుంబాల మహిళలు నిత్యం అశాంతితో, అబద్ధతతో జీవిస్తూ శారీరక, మానసిక హింసలకు గురవుతున్నారు. వ్యవస్థీకృత పితృస్వామ్య భావాజాలం ఫలితంగా అడుగడుగున వివక్ష వేధింపులు అణిచివేతకు గురవుతున్నారు. అసంఘటిత రంగంలో అత్యంత దారుణమైన ప్రమాద భరితమైన పరిస్థితుల మధ్య ఏ హక్కులు లేక తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల శ్రమే మెజారిటీ కుటుంబాలకు ఆదాయ వనరుగా మారింది. శ్రామికపురుషుల కష్టార్జితంలో అధిక భాగం మద్యానికి ఖర్చయిపోతుండటం, ఆయా కుటుంబాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. అమలు చేస్తున్న పాలకులు, విద్య వైద్య రంగాల పట్ల దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గౌరవప్రదమైన ఉపాధిని పొందే హక్కుని కాలరాస్తున్నారు. ఈ స్థితిలో గ్రామాలలో పట్టణాలలో నివసించే పేద, మధ్యతరగతి కుటుంబాలు చదువులను, వైద్యాన్ని కొనుక్కోవాల్సి రావడం అందుకోసమే అప్పులపాలవడం చూస్తున్నాం. 1990 దశకంలో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాల అమలుతో విద్య వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ వేగవంతమైంది. అప్పటిదాకా ప్రాథమిక విద్య నుండి పీజీ విద్య వరకు అత్యధికంగా ప్రభుత్వ ఆధీనంలో ఉండగా అతికొద్ది మాత్రమే ప్రైవేటు విద్యాసంస్థలు ఉండేవి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సింది పోయి దుర్మార్గంగా చిదిమేశారు. ప్రభుత్వ పాఠశాలను వసతులలేమితో కునారిల్ల చేశారు. ప్రభుత్వ బడులలో సరైన విద్య దొరకదని ప్రచారాలను వ్యాప్తి చేసి అపోహలు కలిగించి, ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తేనే చదువు వస్తుందని భావనను తల్లిదండ్రుల మనసుల్లో బలంగా ప్రవేశపెట్టారు. పాఠశాలల విలీనం పేరుతో గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలను చాలా వాటిని మూసివేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల నష్టపోయేది ప్రధానంగా దళిత ఇతర అనుచబడిన వర్గాల ఆడపిల్లలే. ఫలితంగా ప్రాథమిక విద్య స్థాయిలోనే బాలికల డ్రాప్ అవుట్లు గననీయంగా పెరుగుతున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల మధ్య ఎంతో కొంత మంది ఆడపిల్లలు చదువుకున్న ఏమాత్రం ఉద్యోగ అవకాశాలు లేక వివిధ రంగాల్లో అత్యల్ప వేతనాలతో చిన్నా చితకా ఉద్యోగాలకే పరిమితమయ్యే స్థితికి నెట్టబడుతున్నారు. ఒకవైపు రోజురోజుకీ వైద్య విద్య ఖరీదైనదిగా మారుతుంటే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంది. ప్రభుత్వ ఖర్చుతో కొత్త కాలేజీలను నిర్మించి లాభాలను దండుకోమని ప్రైవేట్ కి అప్పగిస్తున్నది. విద్యార్థి సంఘాలు వైద్యరంగంలోని ప్రముఖులు ప్రజాస్వామికవాదులు ఇది వైద్య విద్యను మరింత ఖరీదుగా మారుస్తుందని దళిత బలహీన పేద వర్గాలకు చెందిన వారికి వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఎంతగా హెచ్చరిస్తున్నప్పటికీ పెడచెవిన పెడుతున్నది. ఈ చర్య వైద్య విద్యలోని నాణ్యత ప్రమాణాలను దిగజార్చడంతో పాటు పేద ప్రజలకు ఆరోగ్య సేవలను నిరాకరిస్తుంది. దశాబ్దాల చరిత్ర కలిగిన అనేక ఆసుపత్రులను ఇప్పటికే ఉద్దేశపూర్వకంగా నాశనం చేశారు. లాభం కోసమే పని చేసే ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకి గేట్లు బార్లా తెరిచారు. ఫలితంగా పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యం అలవికాని భారంగా మారింది. మరోవైపు నగరాల్లో పట్టణాల్లో ఇప్పుడు పెద్దపెద్ద నెట్వర్క్ హాస్పిటల్ లు వచ్చేసాయి. వీటిల్లో విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిలో ప్రవేశించాయి. ఎక్కడో ఏదో దేశంలో ఉన్న ఇన్వెస్టర్లు ఇక్కడ వైద్య వ్యాపారం ఎలా సాగాలో, ఎంత లాభాలు రావాలో శాసిస్తారు. ఇందులో సేవ అనేదానికి ఆస్కారమే లేదు. వైద్యం ఇంత ఖరీదై భారంగా మారిన పరిస్థితుల్లో మహిళలు ఆరోగ్యం అప్రధానమైపోయి. ప్రాణం మీదకు వస్తే తప్ప హాస్పిటల్ లకు కోలేకపోతున్నారు. నేటికీ వైద్య సదుపాయాలు రవాణా సౌకర్యాలు లేక ప్రసూతి సమయంలో తల్లి బిడ్డలు మరణిస్తున్న ఉదంతాలు ఎన్నో. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా నెలకొన్న వ్యవసాయ రంగ సంక్షోభం రైతాంగ ఆత్మహత్యలు ఉపాధి లేమి వలసలు మహిళల జీవితాలను దుర్భరంగా మార్చేశాయి. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ పేద మహిళలు ఎంతో కొంత ఉపాధిని పొందుతూ వచ్చారు. ఇప్పుడు ఆ కొద్దిపాటి ఉపాధికి కూడా వారిని దూరం చేస్తూ గత డిసెంబర్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి, పేరు మార్చి జి రామ్ జి 2025 బిల్లును ప్రవేశపెట్టారు. ఈ నూతన బిల్లులో నిధులు కేటాయింపును కేంద్రం భారీగా తగ్గించుకొని రాష్ట్రాలపై భారం మోపింది. దీనివల్ల ఇప్పటికే సకాలంలో వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉండగా, అది మరింత గడ్డుగా మారే పరిస్థితి ఏర్పడనుంది. గ్రామీణ శ్రమజీవులను మరింత కారు చౌక కూలీలుగా, వలస కూలీలుగా మార్చబోనుకుంటున్నారు. వ్యవసాయ రంగంతోపాటు పారిశ్రామిక రంగంలో కూడా శ్రమ దోపిడి పెరుగుతూ ఉంది. కార్మిక సంక్షేమం కోసమే ఉన్న కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానే నాలుగు లేబర్ కోళ్లను ప్రవేశపెట్టామని పాలకులు అంటున్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పిఓడబ్ల్యూ స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మోదం శ్రీలత, నాయకులు , లతక్క,కునూరు శోభ, మమత, అనిత, బామండ్ల సంగీత, విజయ,పద్మ, కొమాల,కళ్ళేపూ శ్రీజ, లలిత తదితరులు పాల్గొన్నారు.ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ సంఘటన) వరంగల్ జిల్లా కార్యవర్గం.

# బోధన్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్. ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. మార్చి 25

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్మ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆసుపత్రిని అనునిత్యం ఎంతమంది రోగులు సందర్శిస్తున్నారు, ఎక్కువగా ఎలాంటి వ్యాధులకు సంబంధించిన చికిత్సల కోసం వస్తున్నారు అని ఆరా తీశారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఒకే గైనకాలజిస్టు డాక్టరు సేవలు అందుబాటులో ఉన్నందున మరో గైనకాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదలకు సైతం చొరవ చూపుతానని అన్నారు. అయితే రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ముఖ్యంగా అవుట్ పేషంట్ రోగులకు అందిస్తున్న సేవలను మరింతగా పెంపొందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ లో ఫుడ్ పాయిజనింగ్, డీహైడ్రేషన్ వంటి కేసులు ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను



క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని రకాల ఆరోగ్య సేవలను స్థానికంగానే అందించాలని, అత్యవసరం అయితేనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది.

# సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లి గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-ఆయిల్ పామ్ పంట విస్తరణకు చర్యలు.**
**-ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపు**

పెద్దపల్లి ,ప్రతినిధి మార్చి 25 ( తెలంగాణ పత్రిక )





జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలం బొంత కుంట పల్లి గ్రామంలో పర్యటించారు. బొంత కుంట పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,బోంతకుంటపల్లి గ్రామంలో 30 ఎకరాలలో సాగు అవుతున్న ఆయిల్ పామ్, 4 ఎకరాలలో కోకో పంటలను పరిశీలించి క్రాప్ ఎప్పటి వరకు వస్తుందో ఆరా తీశారు. ఆయిల్ పామ్ తోటలో కోకో అంతర్ పంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో 350 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.రాబోయే జూన్ నెల నుంచి కొన్ని చోట్ల ఆయిల్ పామ్ పంట కోతలు ప్రారంభమవుతాయని అన్నారు. మండలంలో ఆయిల్ ఫామ్ సాగు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో నరేగా క్రింద గడ్డి తొలగింపు చేర్చితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు కలెక్టర్ ను కోరారు.ఆయిల్ పామ్ పంట సంబంధించి అధికారులు కంపెనీ ప్రతినిధుల నుంచి ఎప్పటికప్పుడు సూచనలు అందుతున్నాయని రైతులు తెలిపారు. పంట పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేసి మరింత వేగంగా పంట విస్తరణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని తెలిపారు. బొంతకుంటపల్లి గ్రామంలో ఆసరి రమ్య అనే లబ్ధిదారులు కడుతున్న ఇంటికి ఇప్పటివరకు ప్రభుత్వం 3,40,000 విడుదల చేసిందని, ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేస్తే మిగిలిన డబ్బులు విడుదల అవుతాయని, 15 రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఫైనల్ బిల్లు సబ్మిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎం.పి.డి.ఓ దివ్య దర్శన్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 25:






ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంభందిత కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్ పి మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని సూచించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఏ ఎస్ పి మనన్ భట్, మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, డి పి ఓ వెంకయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**-వారాంతపు సంత 1,61,000/- కు వేలం**

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 25)





దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వారాంతపు సంత వేలంపాటలో దమ్మపేటకు చెందిన మీసాల పాండు రంగారావు రూ. 1,61,000/- పాడారు. దిగువ పాటదారుడు వనమాల శ్రీనివాసరావు రూ. 1,60,000/- వరకు పాడి పోటీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత కుమార్ పాటలో పాల్గొనే వారికి నియమ నిబంధనలు తెలియజేసి వేలం పాటను నిర్వహించారు. తదనంతరం కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి సర్పంచ్, పాలకవర్గం సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, రూపా రాంబాబు గ్రామస్తులు షేక్ గోరె, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, దాసరోజు రామబ్రహ్మం, శంకరివర అయ్యప్ప, ధర్మసోతు నరేష్, రొయ్యల సతీష్ కుమార్, వనమాల శ్రీనివాసరావు, గోళ్ళ గోపికృష్ణ, పానుగంటి గణేష్, పిట్టల లాలు, జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పిఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆర్థిక సహాయం



నర్సంపేట మార్చి 25 తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా

చెన్నరావుపేట మండలం కేంద్రం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన చెట్టబోయిన విజేందర్ ముదిరాజ్ కుటుంబానికి చింతకాయల మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో పెసరు శాంతమ్మ సత్యనారాయణ పౌండేషన్ వారు చేయూత అందించారు. నిరుపేద అయిన చెట్టబోయిన విజేందర్ ముదిరాజ్ కుటుంబానికి క్వింటల్ బియ్యం అందించి మనోధైర్యం ఇచ్చారు, నిరుపేద కుటుంబాలకు పీఆర్ ముదిరాజ్ సేవ సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు,ముదిరాజ్ కుల సంఘాలు కూడా నిరుపేద విజేందర్ కుటుంబాన్ని పరామర్శించి వారినీ అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, మృతుని కుటుంబ సభ్యులు వారి పిల్లలు వైష్ణవి అక్షయ లు సహకారం అందించిన పెసరు రాజన్న ముదిరాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సలహాదారులు చింతకాయల మహేందర్ ముదిరాజ్ స్థానిక గ్రామ కుల బంధువులు అల్లాడి నారాయణ ఎదరబోయిన వీరేంద్రనాథ్ మంద ముక్తేశ్వర్ మృతుని కుటుంబ సభ్యులు. బంధువులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేసే కుట్ర.**
**-ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్.**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 25:(తెలంగాణ పత్రిక)




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ డిమాండ్ చేశారు. మార్చి 25న ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మిర్యాలగూడ రూరల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% కేటాయింపు చేయాలి. అన్ని భవనాలలో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలు, కళాశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీలలో ఎన్ఈపి -2020 అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు భర్తీ చేయాలి. వసతిగృహ విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం 218 కింద రూపాయల బకాయిలు విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం - 2020 అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్ల కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. అరెస్టయిన వారిలో బన్నీ,గోపి, రెహన్, ఇర్ఫాన్, గణేష్ తదితర ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

# తెలంగాణ గురుకుల్ సెట్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనంస్కూల్ చైర్మన్ గట్టికోప్పుల విజేందర్



నర్సంపేట /దుగ్గొండి/ మార్చి 25 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని రేకంపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్లో గత నెల ఫిబ్రవరి 22న 35 మంది నాలుగవ తరగతి విద్యార్థులు గురుకుల సెట్ పరీక్షకు హాజరు కాగా అందులో 29 మందిఫస్ట్ లిస్టులో పాసయ్యారు వీరిని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి కొప్పుల విజేందర్ అభినందించారు ఎంతోమంది నిరుపేద విద్యార్థుల కు మంచి భవిష్యత్తునిస్తున్న ఏకైక స్కూలు లిటిల్ ఫ్లవర్ స్కూల్ మాత్రమేనని అన్నారు గత 17 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి ఎందరో పేద పిల్లలకు దారి చూపిస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఒక్కటేనని అన్నారు విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రుల ఆశయాలను చదువు నేర్పిన గురువుల ఆశయాలను నిలబెట్టాలని అన్నారు అలాగే మీ పిల్లల భవిష్యత్తు కొరకు ఎల్లవేళలా లిటిల్ ఫ్లవర్ యాజమాన్యం ఎప్పటికీ మీకు సేవ చేస్తూనే ఉంటుందని అన్నారు ఈ కృషికి గాను పాఠశాల టీచర్స్ జి అనిత జి రాధిక ఎన్ సుప్రజా ఎస్ విష్ణు బి సుధాకర్ డిజివన్ మను కృష్ణ ఎంతగానో కృషి చేసినారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

పరకాల గీసుకొండ మార్చి 25 తెలంగాణ పత్రిక



గీసుకొండ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ సిటిజన్ అయిన దౌడు జంపయ్య అంత్యక్రియల సహాయార్థం, మన గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి పంపిన రూ5000/-ల నగదును మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గీసుకొండ మాజీ సర్పంచ్ దౌడు బాబు , సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, పసుల సంపత్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి తన ధ్యేయం.. సర్పంచ్ పసుల మల్లేష్





ఆమనగల్లు 25 మార్చ్ తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో వివో బిల్డింగ్ ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సర్పంచ్ పసుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధి కొరకు తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని గ్రామ అభివృద్ధి తన ధ్యేయం అని తెలిపారు. మన గ్రామం మండలంలోని అభివృద్ధి పథంలో ముందంజలో ఉండే విధంగా తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ అనిత సిసి విజయలక్ష్మి వివో ఏ శివలీల, మహిళా సంఘం అధ్యక్షులు ఉప్పు వరలక్ష్మి , కార్యదర్శి పుష్పలత, వార్డ్ మెంబర్స్ శ్రీశైలం గౌడ్, శేఖర్ గౌడ్, మనోహర్, రేణుక, పావని, రజిత, లక్ష్మమ్మ, పబ్బతి చిన్నయ్య గ్రామ ప్రజలు కార్యకర్తలు మహిళా మండలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్నవారికి భరోసాగా కష్టంలో ఉన్న వారికి తోడుగా

అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి మహోన్నత గొప్ప మనసున్న మహారాజు



వరంగల్ జిల్లా 25 మార్చ్ తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసిగొండ మండలం ఊకల్ గ్రామానికి చెందిన మొగసాని నాగరాజు కిడ్నీ సమస్యతో డయాలిసిస్ చేయించుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ,జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేయడం హృదయాన్ని హత్తుకునే సేవా చర్య మానవత్వానికి గొప్ప నిదర్శనం...అంతేకాకుండా, బాధితుడు మొగసాని నాగరాజు తో అల్లం బాల కిషోర్ రెడ్డి ఫోన్ కాల్ ద్వారా నేరుగా మాట్లాడి, ధైర్యం చెప్పి, భరోసా నింపడం వారి గొప్ప మనసును మరింత స్పష్టంగా చూపించింది. ఈ సేవా కార్యక్రమంలో ఊకల్ మాజీ సర్పంచ్ మొగసాని సంపత్ నాగదేవత,మదాసి రాంబాబు, తుప్పరి ఉదయ్, యాగోని రజినీకాంత్, బోయ అశోక్,చిన్నపెల్లి రవీందర్, మెడ సురేష్, నాగరాజు, కలకోటి శ్రీకాంత్, జయ ప్రకాష్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలబడి, బాధను పంచుకుని, ఆశను నింపడం... ఇదే నిజమైన సేవ. అదే అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ప్రత్యేకత.

## బాధిత కుటుంబానికి అండగా 'సీఎం సహాయ నిధి

-రూ. 46,500 చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ భూక్య భాస్కర్

నల్లబెల్లి, మార్చి 25 తెలంగాణ పత్రిక



ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్ పేర్కొన్నారు. నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావతు సునీత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందారు. వీరి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 46,500 విలువైన చెక్కును బుధవారం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్ ఆధ్వర్యంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఈ నిధి ఎంతో భరోసానిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండు మహేందర్, డుకిరె గోపాల్, గాజులపాటి శ్రీనివాస్, జంగిలి చిరంజీవి, పోరిక హనుము, మోర్తాల రఘుపతి, బెజ్జంకి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-యుద్ధ ప్రాతిపదికన త్రాగునీటి సరఫరా పనులు పూర్తి.
-వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు కాకుండా చర్యలు
-ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15 వరకు త్రాగునీటి సరఫరా సంబంధించి ప్రత్యేక డ్రైవ్

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి25 ( తెలంగాణ పత్రిక )



త్రాగునీటి సరఫరా సజావుగా జరిగేందుకు జిల్లాలో చేపట్టిన పలు పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరా సంబంధించి అవసరమైన మరమ్మత్తులు, ఇతర పనులు చేసేందుకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ సరఫరా, ఇంట్రా లో ఎక్కడా ఎటువంటి సమస్యలు రావద్దన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి చాలా గ్రామాలలో చిన్నచిన్న పనులు మంజూరు చేసి చాలా రోజులు జరిగినప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి కాలంలో చివరి ఇంటి వరకు త్రాగు నీరు సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన త్రాగునీటి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగు నీరు పనుల కోసం అదనపు పైప్ లైన్ వేసిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్ల మళ్ళీ వేయాలన్నారు.త్రాగు నీటి సరఫరా సంబంధించి చేసిన పనులకు ఎంబి రికార్డులలో నమోదు చేసి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని అన్నారు. త్రాగునీటి పనులకు సంబంధించి గ్రామాలలో ఎక్కడైనా తీర్మానం అవసరముంటే వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారిని ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి లీకేజీ ఎక్కడైనా ఉంటే వెంటనే సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓ.హెచ్.ఎస్.ఆర్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి పెండింగ్ ఉన్న బిల్స్ వివరాలను వెంటనే ప్రణాళిక అధికారితో సమయం చూసుకుంటూ సమర్పిస్తే నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి త్రాగునీటి పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న హ్యాండ్ పంప్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులలో 50% వరకు త్రాగునీటి సరఫరా కోసం ఖర్చు చేయవచ్చని, అందుబాటులో ఉన్న నిధులతో హ్యాండ్ పంప్స్, పంప్ సెట్, ఓ.హెచ్.ఎస్.ఆర్. మరమ్మత్తులు ఇతర పనులు 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో చేపట్టే త్రాగునీటి పనులలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మనం చేసే పని ప్రజలకు తెలిసేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభ కార్యక్రమానికి మిషన్ భగీరథ నుంచి ఏఈ హాజరు కావాలని, త్రాగునీటి సరఫరా పై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఏప్రిల్ 15 లోపు తెలంగాణ పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మార్చి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంరాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ అరెస్టులతో లంబాడీలను ఆపలేరు

-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్.
-సేవాలాల్ మహారాజ్ విగ్రహంతో పాటు దేవాలయం హైదరాబాద్ సమీపంలో నిర్మించాలి
-సేవాలాల్ మహారాజ్ ఆశయాలతో చైతన్యం అవుతున్నటువంటి లంబాడీలకు అడవి ప్రాంతానికి పరిమితం చేయవద్దు
-బడ్జెట్ సమావేశం లో ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరగలేదు
-బడ్జెట్ కేటాయించకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆమనగల్లు 25 మార్చి తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు కడ్తాల్ మాజీ జెడ్పీటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కడ్తాల్ పోలీసులు ఆయనను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశంలో ఎస్సీ ఎస్టీల ప్రజలకు మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలు ఘోరంగా విఫలం అయ్యాయనన్నారు. రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే ముందస్తుగా కార్యక్రమానికి వెళ్లకుండా కడ్తాల్ మండల పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్ల కాంగ్రెస్ పాలన అంటే వంచన, దగా మరియు నమ్మక ద్రోహం రైతును నమ్మించి గొంతు కోశారన్నారు. మహిళలను అబద్దాలతో మోసం చేశారనీ తెలిపారు. . యువత భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చారని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షన్ దార్ల ఆశలపై నీళ్లు చల్లారన్నారు. 6 గ్యారంటీలు,13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా తెలంగాణ సమాజంలోని ప్రతీ వర్గాన్ని కాంగ్రెస్ నిలువునా వంచించిందని తెలిపారు . 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామన్న హామీలు, నేడు అవినీతి, అరాచకం, కమీషన్ల రాజ్యం గా మారాయి



అన్నారు. ప్రజా కంటక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి సన్నద్ధ మైందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, అవినీతి సర్కార్ కు కనువిప్పు కలిగించేలా ప్రజల పక్షాన లంబాడి హక్కుల పోరాట సమితి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ రామ్ చందర్ నాయక్ శ్రీను నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్ నాయకులు ఎల్ పి హెచ్ ఎస్ నాయకులు శీను నాయక్ దేవా నాయక్ మల్లేష్ నాయక్ భిక్య నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దొంతి అవీయుక్తు రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లబెల్లి మార్చి 25 తెలంగాణ పత్రిక




నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. తనయుడు యువ నాయకులు అవియుక్త రెడ్డి జన్మదిన సందర్భంగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతి చరణ్ సింగ్ మండల ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ వెంగళదాసు రమేష్ బాలాజీ నాయక్ సర్పంచులు సిద్ధ సంతోష్ నాయకులు బత్తిని మల్లయ్య పోగుల కుమారస్వామి వైనాల పవన్ రఫీద్ నాయక్ పొలదాసరి రాము మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంధన కొరత అనే ఉదంతాలతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

-తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 25:(తెలంగాణ పత్రిక):-



ఇటీవల జరుగుతున్న పరిణామాలు డీజిల్, పెట్రోల్ కొరత ఉందని ఉదంతల వల్ల ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతూ చాలా ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం హెచ్ పిసిఎల్, ఎల్ఓసిఎల్, బిపిసిఎల్ వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయనీ సరఫరా ఎక్కడా నిలిపి వేయలేదని యజమాన్యాలు స్పష్టం చేసినప్పటికీ ముడి చమురు ఉత్పత్తులు లేకపోతే నిరంతర దిన చర్యలకు ఎక్కడ ఆటంకం కలుగుతుందో అని భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయి. దీనివల్ల కొన్ని బంకుల్లో తాత్కాలికంగా పెట్రోలు డీజిల్ లేకపోవడం వల్ల కలిగిన భయాలను అపోహను నివృతి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోకపోవడం సభభు కాదన్నారు. పెట్రోల్ లేదా డీజిల్ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం చాలా ప్రమాదకరం మరియు అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. ఇటువంటి తప్పుడు వార్తలను నమ్మకండి లేదా ప్రచారం చేయకండి. బాధ్యతాయుతంగా వివరించాలని విజ్ఞప్తి చేశారు.

# జనగణనలోనే బీసీ ల లెక్కలు నమోదు చేయాలి

-దేశంలో కులగణన జరిపి తీరాల్సిందే,బీసీ రిజర్వేషన్లను పెంచాల్సిందే

-నీల నాగరాజు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి ,మార్చ్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ దేశ వ్యాప్త జనగణలో ఎస్సీ,ఎస్టీ కుటుంబాల మాదిరిగానే బీసీల కుటుంబాలులెక్కించాలన్నారు. బీసీ కులగణన పై పార్లమెంటులో ప్రత్యేక చర్చ పెట్టాలి. కులగణనలో బీసీలను విస్మరిస్తే కేంద్రానికి బుద్ధి చెపుతామన్నారు. బీసీల సుదీర్ఘ పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణ లో సమగ్ర కులగణన చేపడతామని గత సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన జరిగిన కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నారని,రేపు రాబోయే ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా జనగణన లో భాగంగా కుటుంబాల లెక్కింపు చేస్తూ,బీసీ కుటుంబాలను మాత్రం లెక్కించకపోవడం దారుణమైన అన్యాయమని అన్నారు. బీసీ కులగణన పై కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి కొర్రీలు పెడుతూ, అయిష్టంగా వ్యహరించిందని, దేశవ్యాప్తంగా బీసీలలో వచ్చిన చైతన్యం తప్పని పరిస్థితుల్లో కుల గణన చేస్తామని ప్రకటించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతి జన గణనను రెండు దఫాలుగా చేపట్టాలని నిర్ణయించి,మొదటి దఫాలో కుటుంబాలను లెక్కించాలని 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని,అందులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కించి బీసీ కుటుంబాలను లెక్కించక పోవడమేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి పై బీసీలకు అనుమానాలు ఉన్నాయనీ,బీసీల అనుమానాలను నివృత్తి చేసి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ కులగణన పై ప్రత్యేకంగా చర్చించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో దేశవ్యాప్తంగా పోరాడడానికి జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా బీసీ కులగన చేస్తామని విధాన నిర్ణయం ప్రకటించిన కేంద్రం ఇప్పుడు మాట తప్పి వ్యవహరిస్తుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉన్న బీసీలకు అన్యాయం జరగడం శోచనీయం అని,కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం, మహిళా బిల్లులు బీసీ మహిళలకు సబ్ కోట కల్పించకపోవడం,కొత్త సవాళ్లు బీసీలకు రిజర్వేషన్లు పెట్టకపోవడం చాలా అన్యాయమని అన్నారు. బీసీ కుటుంబాల లెక్కింపు తదనంతరం కులగన లెక్కింపు తర్వాత జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, బీసీల వాటా బీసీలకు తగ్గేవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్,రాము పాల్గొన్నారు.



# నూతన బాధ్యతలు చేపట్టిన తాహిసిల్దార్ ముసుకు సమ్మక్క

నర్సంపేట /దుగ్గొండి/మార్చి 25 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం ఎమ్మార్వోగా మూసుకు సమ్మక్క బాధ్యతలు చేపట్టారు.ఆమె గతంలో హనుమకొండ కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్నది.కాగా ఇటీవల జరిగిన తాహసిల్దార్ ల బదిలీల నేపథ్యంలో దుగ్గొండి మండల తహసిల్దార్ గా నియమితులయ్యారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టగా కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు, వివిధ రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు నాయకులు ఆమెను కలిసి అభినందించారు.




# శనగ కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్క్ ఫెడ్ మేనేజర్

తెలంగాణ పత్రిక.,బోధన్ మార్చి25 :

బోధన్ మండలంలోని మావంది ఖుర్ద్దా, కల్దుర్కి, సాలూర మండల కేంద్రంలోని శనగ కొనుగోలు కేంద్రాలను మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ డి.మహేష్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు తీరును పరిశీలించి, కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తొందరగా కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ భాస్కర్, సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు మనబాయ్ వేరేభద్రరావు, సీఈఓ దేశముక్ ఉమాకాంత్, రైతులు ఉన్నారు.



# జేపల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు ప్రారంభం




తెలంగాణ పత్రిక చారకొండ

నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ ప్రారంభించారు. సిసి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ అమీనా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంకేశ్వరం మధు, వార్డు సభ్యులు జంగమ్మ, కీలవత్ శ్రీను ,రవి, కిషన్ ,అల్లాజీ, వెంకటయ్య, మల్లేష్, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గా దొడ్ల రవీందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక,బోధన్ మార్చి25 :

నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆయన ను రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పదవి భాద్యతలు అప్పజెప్పినందుకు గాను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నాగేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, బోధన్ నియోజకవర్గ నాయకులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# రుక్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు

-నేటి పిల్లలు రేపటి పౌరులు దేశ అభివృద్ధికి పునాదులు ఉప సర్పంచ్ కొలపుల రామస్వామి

చేగుంట మార్చి 25 ( తెలంగాణ పత్రిక )

చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డోనర్ మహేష్ సహాయంతో పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు బడి పిల్లలకు మంచి స్వచ్ఛమైన ప్రాగునీరు అందించారని నా యొక్క బాధ్యత అనుకోని నేను నా కామెంట్ డొనేషన్ ద్వారా ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి సహాయం చేసిన వ్యక్తి మహేష్ ఇతను గొప్ప వ్యక్తి ఆయన నేను హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వస్తే గ్రామ సేవకుడిగా ఉంటూ పని చేస్తాను గ్రామ అభివృద్ధికి తోడ్పడతాను నేటి పిల్లలు రేపటి పౌరులు దేశ అభివృద్ధికి పునాదులు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ను అందించిన ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామికి, మహేష్ కి , సర్పంచ్ నవీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచనపల్లి నవీన్, ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామి, వార్డు సభ్యులు కట్ట యాదమ్మ, అంజాగౌడ్, శ్రీరామ్,మహేష్, గ్రామ యువకులు బొల్లారపు నాగరాజు,బొల్లారపు ప్రభాకర్,చింతగింది స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్, ఉపాధ్యాయురాలు రజని విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది




# జిల్లా కాంగ్రెస్ నాయకులకు పార్టీ నాయకుల సన్మానాలు



కామారెడ్డి, మర్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లో దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉన్నత పదవులు రావడం పట్ల మండల పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నాడు దోమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపికైన దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య. జిల్లా ప్రధాన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంపికైన తాటిపల్లి శ్రీకాంత్. జిల్లా కార్యదర్శిగా ఎంపికైన ముత్యంపేట సర్పంచ్ ఆశ పోయిన శ్రీనివాస్. గొట్టిముకుల సర్పంచ్ నత్తి సంజీవులను అనంతరెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్,పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. అబ్రబోయిన స్వామి. మండల కాంగ్రెస్ నాయకులు నల్లపు శ్రీనివాస్. మర్రి శేఖర్. డైరెక్టర్లు గోపాల్ రెడ్డి సాయిలు. నర్సింలు. బత్తిని సిద్ధ రాములు. డైరెక్టర్ నరసింహులు. నరేష్ రెడ్డి. సిద్ధారెడ్డి. శమీ. నయీమ్. ఖలీమ్. అబ్రబోయిన రాజు. గొట్టిముక్కల మధు. బాలరాజ్. తో పాటు పలువురు శాలువాలు కప్పి సన్మానించారు.

# సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన పద్మశాలి సంఘం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయమును కాకతీయ సామ్రాజ్యంలో కాకతీయ రాజులలో చివరి రాజైన శ్రీ ప్రతాపరుద్రుడు నిర్మించినట్లు ప్రతితి ఈ ఆలయంలో 700 సంవత్సరాలుగా అఖండ దీపం వెలుగుతుంది అంతటి ప్రాముఖ్యత కలిగిన ఆలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అందులో భాగంగా 27.3.2026 నాడు శ్రీ సీతారామచంద్ర కళ్యాణం కు పట్టు వస్త్రాలను పద్మశాలి సంఘం అధ్యక్షులు యేల్లే దేవేందర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులకు అందించారు ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ యేల్లే బాపూరావు తదితరులు పాల్గొన్నారు

# ఫిన్లాండ్ దేశ విద్య అధ్యయనానికి వీణవంక విద్యాధికారిణి శోభారాణి ఎంపిక

-హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ సంఘాలు , పలువురు ఉపాధ్యాయులు..

వీణవంక ప్రతినిధి, మార్చి 25( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల విద్యాధికారిణి గా, మామిడాలపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలుగా సేవలందిస్తున్న సుద్దాల శోభారాణి ఫిన్లాండ్ విద్య విధాన అధ్యయన బృందంలో ఎంపికయ్యారు. ఈ పర్యటన ఏప్రిల్ 21 నుండి 24 వరకు ఫిన్లాండ్ దేశ విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 28జిల్లాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేయగా, కరీంనగర్ జిల్లా నుండి వీణవంక మండల ఎంఈఓ శోభారాణి ఎంపికచేసినట్లు రాష్ట్ర విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈమె ఎంపిక పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, పలువురు ఉపాధ్యాయులు, మండలములో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సర్పంచులు ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, విద్యార్థులు సైతం హర్షం వ్యక్తం చేశారు.



# ముున్సిపల్ అధికారులు పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్.




నర్సంపేట మార్చి 25 తెలంగాణ

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మున్సిపల్ యంత్రాంగంతో కలిసి పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఁ స్థానిక వార్డు కౌన్సిలర్ జూలూరి రోజారాణి , నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా వారు..28వ వార్డులో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను,మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలను వార్డులోని పారిశుద్ధ , డ్రైనేజ్ వ్యవస్థను వారు పరిశీలించారు.. ఈ సందర్భంగా 28వ వార్డులో నెలకొన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..అన్ని వార్డుల పర్యటన ముగిసిన తర్వాత..రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మరోసారి ప్రతి వార్డును సందర్శించడం జరుగుతుందని.. ఎంత మేరకు సమస్యలను పరిష్కరించామో పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు..వార్డు కౌన్సిలర్స్ మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఁ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,బీరం భరత్ రెడ్డి,అయుబ్ ఖాన్,ముఖ్యులు జూలూరి మనీష్, తాబేటి క్రాంతి, కొయ్యడి సంపత్,కీసర వెంకటేశ్వర్లు, కొంకిస అరుణ,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందుగులపల్లి గ్రామంలో చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 25(తెలంగాణ పత్రిక):

చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన మండల పరిధి అందుగులపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అందుగులపల్లి గ్రామానికి చెందిన గోపాల్ 40 పెద్ద చెరువులో మంగళవారం చేపల వేటకు వెళ్లినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు అన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు రాత్రి కావడంతో బుధవారం ఉదయం నుంచి తిరిగి గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు.

# మాసాయిపేటలో తై బజార్ వేలం



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 25 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండల కేంద్రంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన తై బజార్ వేలం బుధవారం సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన చిట్టి మిల్ల సిద్ధ రాములు వేలంపాటలో 2 లక్షల 83 వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ రాణి మాట్లాడారు. గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం తైబజార్ రుసుము వసూలు చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా తైబజార్ డబ్బులు వసూలు చేసినట్లయితే గ్రామపంచాయతీ నిబంధన ప్రకారం గ్రామపంచాయతీ వేలంపాట రద్దు చేయడం జరుగుతుందన్నారు. తై బజారు వేలం దక్కించుకున్న చిట్టి మిల్ల సిద్ధిరాములు 25% స్పాట్లో చెల్లించాలని సూచించారు. మిగతా రుసుము విడతల వారిగా చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపీడీవో విగ్నేశ్వర్ ఎంపీవో నరేష్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

-మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్ 24*7 అందుబాటులో..

-కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24*7 టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్



అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాంపుల ద్వారా పటిష్ట చర్యలు కలెక్టర్

-వైద్య శిబిరం ఏర్పాటు ద్వారా గైనకాలజీ. సమస్యలపై బాలికలకు చికిత్సలు, అవగాహన

-విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

-మెనూ పగడ్బందీగా అమలు

-వెల్దుర్తి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాం ప్ పరిశీలన,

-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 25 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అమలులో భాగంగామెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం వెల్దుర్తి మండలం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు.. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శు చిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం




పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు., పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఆరోగ్య శిబిరం నిర్వహించి బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్సలు అందించడం తోపాటు , బాలికల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.శిబిరాల ద్వారా చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉచితంగా చికిత్స మరియు అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినిల విద్యా సామర్థ్యాలు సంతృప్తినిచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన మెనూ పగడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు.డి.సి.హెచ్ఎస్ శివదయాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పౌష్టిక ఆహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్ ,కంటి సమస్యలు, నెలసరి సమస్యలు గుర్తించి వారి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 216 మందికి పరీక్షలు పూర్తయినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ చారి కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ ఫాతిమా బేగం, వైద్యాధికారి డాక్టర్ శిరీష ,వ్యవసాయ అధికారి ఝాన్సీ, వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఊడుగుల ప్రవీణ్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

-గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంమార్చి25.(తెలంగాణ పత్రిక.)

మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన, ఊడుగుల ప్రవీణ్ కుమార్ గౌడ్ అకాల మృతి దృష్ట్యా, ఆ కుటుంబానికి అండగా గూడూరు పట్టణ కేంద్రంలోని గౌడ యువ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో భాగంగా యువ నాయకులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, పానుగంటి రామకృష్ణ గౌడ్, కన్న వెంకటేశ్వర్లు గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, మేరుగు భరత్ గౌడ్, బొల్లికొండ రాజు గౌడ్, కోల రంజిత్ గౌడ్, పానుగంటి అజయ్ కుమార్ గౌడ్, జనగం రాజశేఖర్ గౌడ్, పూజారి సందీప్ గౌడ్, బత్తిని శంకర్ గౌడ్, పుల్లూరి భాస్కర్ గౌడ్, భీమగాని వేణు గోపాల్ గౌడ్, నలమాస సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వీణవంకలో ఇండ్ల పై పెను ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లు..

- రెండు ఏళ్లుగా చెప్తున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు..

వీణవంక ప్రతినిధి, మార్చి 25( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన మార్గంలో ముదిరాజుల వాడలో రెండు ఇండ్ల పై పెను ప్రమాదంగా దర్శనం ఇస్తున్న విద్యుత్తు లైన్లు. గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పులో భాగంగా స్తంభాలను అమర్చి ప్రక్రియలో విద్యుత్తు లైన్లు లూజు కాగా , విద్యుత్తు లైన్లను గమనించిన వాడవాసులు రెండేళ్ల నుండి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపం లేదని, కనీసం మిడిల్ పోల్ వెయ్యమని కోరగా, వేస్తామని అంటూ, మాట దాటవేస్తున్నారని, రెండు ఇండ్లపై విద్యుత్తు లైన్లు బట్టలు ఆరవేసే దండాల వలె కనబడుతున్నాయని, కొత్త వ్యక్తులు విద్యుత్తు లైన్లను గమనించకుంటే పెను ప్రమాదాలను అరికట్టాల్సి వస్తుందని, రాబోతున్న ఎండాకాలంలో ఈదురు గాలులతో, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని, విద్యుత్ లైన్లు ఇంటిపై తాకితే ఇల్లు మొత్తం షాక్కు గురై, ప్రమాదాన బారినపడే అవకాశం ఉంటుందని, ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని, యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

# కడియం శ్రీహరి నిజాయతీ గల నాయకుడు కాదు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్ చేసిన పల్లా... దేవాదుల ఎత్తిపోతల పథకం సృష్టికర్తను తానేనని కడియం చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. 2004 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేవాదుల ప్రాజెక్టు కోసం కడియం శ్రీహరి చేసింది ఏమీ లేదని పల్లా ఆరోపించారు. అప్పట్లో ఎలాంటి పాత్ర పోషించని వ్యక్తి, ఇప్పుడు తానే సృష్టికర్తనని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కడియం శ్రీహరికి ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఇచ్చారని పల్లా గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వంటి కీలక పదవులతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు కూడా రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన విషయాన్ని విస్మరించకూడదన్నారు. కేసీఆర్ పెట్టిన రాజకీయ భిక్షతోనే ఆయన ఈ స్థాయిలో ఉన్నారని వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరి నిజాయతీ గల నాయకుడు కాదని, బినామీ పేర్లతో భారీగా ఆస్తులు కూడబెట్టారని పల్లా సంచలన ఆరోపణలు చేశారు. నైతికత గురించి ఆయన మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగినా, సమీకరణలు మారినా తాను జనగామ ప్రజలకు సేవ చేయడం కొనసాగిస్తానని, అక్కడి ప్రజలతో తనకున్న అనుబంధం విడదీయలేనిదని పల్లా స్పష్టం చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# దోమకొండలోప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు 50 లక్షలు మంజూరు

**-దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య**

కామారెడ్డి, మార్చి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ డంపింగ్ యార్డ్ నిర్వహణకు డీ ఆర్ డీ ఓ స్వచ్ భారత్ నుంచి 40 లక్షల రూపాయల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో, 10 లక్షలు రూపాయలు దోమకొండ గడికోట ట్రస్ట్ నిర్వాహకులు కామినేని శోభన అనిల్ కుమార్లు విద్యుత్తు సప్లై నిర్వహణకు మంజూరు చేసినట్లు సర్పంచ్ ఐరెని నరసయ్య తెలిపారు. బుధవారం దోమకొండ గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన నరసయ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమకొండలో ఇండ్ల నిర్మాణం చేస్తున్న చోట విద్యుత్ వైర్లు పై నుండి ఉన్నందున నిర్మాణం చేసేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని వెంటనే అక్కడినుండి తీసివేయాలని సూచించారు. అలాగే దోమకొండలో ఎక్కడైనా సమస్య వస్తే విద్యుత్ను పూర్తిగా బంద్ చేస్తున్నారని, అలాకాకుండా ఎబి స్విచులను అమర్చితే ఏ కాలనీలో విద్యుత్ సమస్య తలెత్తితే అక్కడే విద్యుత్తు బందు చేసుకోవచ్చని ఇతర కాలనీల ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉంటాయని అన్నారు. వేసవికాలంలో



ప్రజలకు విద్యుత్ పట్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై కంచర్ల రవి గౌడ్ ఫైర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 25, తెలంగాణ పత్రిక

విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం చేనేత చౌక్ లో రాష్ట్ర కంచర్ల రవి గౌడ్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 850 కోట్లకు పైగా ఉన్నప్పటికీ విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ఎత్తివేయాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సేవలను గుర్తుచేసుకుంటూ, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడిన ఘనత కేసీఆర్ గారిదేనని పేర్కొన్నారు. అలాగే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రానున్న రోజుల్లో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటామని




హెచ్చరించారు. తెలంగాణలో మద్యం శాఖకు మంత్రి ఉన్నప్పటికీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె అఫ్ రోజ్, సాయి తేజ, ఎండి అజ్జు చరణ్ వినయ్ నిఖిల్ శశాంక్ అఖిల్ అభిషేక్ కైలాస్ మనోజ్ వంశీ నిఖిల్ పెసర్లు పాల్గొన్నారు

# శ్రీరామనవమీకి ముస్తాబైన సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయం

తెలంగాణ పత్రిక చారకొండ

నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం లోని సిరిసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి మార్చ్ 26వ తారీకు నుండి ఏప్రిల్ ఏడవ తారీఖు వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 26వ తారీకు నాడు మాస కళ్యాణం 27వ తారీకు రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. సిరిసినగండ్ల గుట్ట పైన వెలసిన సీతారామచంద్రస్వామి దాదాపు 300 అడుగుల పైన సీతా రామచంద్ర ఆలయం ఉంటుంది. దానిని అయోధ్య నగర్ పిలుస్తారు. అయోధ్య నగర్ గుట్ట పైన 70 ఎకరాల విస్తీర్ణంలో సీతారామచంద్ర స్వామి ఆలయం ఉంటుంది, ప్రతి శ్రీరామనవకి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తారు. సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయానికి లక్షలాది భక్తులు శ్రీరామచంద్రుని దర్శించుకోవడానికి శ్రీరామనవమి రోజున అధిక సంఖ్యలో భక్తులు వచ్చి రాముల వారి దర్శనాన్ని చేసుకుని వారి మొక్కలని తీర్చుకుంటారు. సీతారామచంద్ర కళ్యాణం ప్రభుత్వ లాంచనాలతో



కనువిందులుగా కనుల పండుగ ల నిర్వహిస్తారు. ఈ సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఈ ఆలయం 14వ శతాబ్దంలో నిర్మించబడినది అప్పటి నుండి ప్రతి శ్రీరామనవమికి సీతారామచంద్ర స్వామికి కళ్యాణం వేడుకలు అంగరంగ వైభవంగా భక్తులతో కలిసి దేరం వంశస్తుల పూజారులు కళ్యాణం జరిపిస్తారు. ఈ కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పట్టువస్త్రాలలో ముత్యాల తలంబ్రాలతో కళ్యాణంలో పాల్గొంటారు. ఆయనతోపాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ, మంత్రి లో అధికార ప్రభుత్వ నాయకులు ,మండల నాయకులు



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారు. బ్రహ్మోత్సవాలు మార్చి నెల 26వ మాస కళ్యాణం, ధ్వజ రోహనం, ఎదుర్కోలు పల్లకి సేవ నిర్వహిస్తారు, 27వ తారీఖున మహా కళ్యాణం, 28న చిన్న తేరు, 29న గరుడ సేవ, 30 నా పెద్ద రథోత్సవం, 31న గజ సేవ, ఏప్రిల్ 1న చక్రతీర్థం ఏకాంత సేవ, ఇలా వరుసగా 26వ తారీకు నుండి ఏప్రిల్ ఏడవ తారీకు వరకు బ్రహ్మోత్సవాల అంగరంగ వైభవంగా గుట్ట పైన జరగనున్నాయి.

# పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయుశిక్షణ మహా అభియాన్ 2026





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

ఈరోజు రాజోలి మండల కేంద్రంలో పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయుల ప్రాశిక్షణ మహా అభియాన్ శిబిరంలో రాజోలి మండల ప్రాశిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షుడు రా రామచంద్ర రెడ్డి, గారు. మరియు శాలన్న గారు 6.కౌన్సిలర్ గద్వాల్ హాజరై మాట్లాడుతూ మహాభియాన్ యొక్క లక్ష్యం, ప్రశిక్షణ విధానం మరియు కార్యకర్తల పాత్ర మరియు పలు అంశాలపై ప్రసంగించడం జరిగింది. ప్రశిక్షణ యొక్క ఉద్దేశ్యం, ప్రశిక్షణ నమూనా, విషయ సూచిక, కార్యకర్తలకు అవసరమైన ఆలోచనా దృక్పథం, సంస్థ పట్ల నిబద్ధత, మరియు సమాజ సేవలో కార్యకర్తలకు బాధ్యతలు వివరించారూ. ఈ ప్రశిక్షణ కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు జాతీయతా భావాన్ని పెంపొందించే ఒక శక్తివంతమైన సాధనం. వ్యక్తి నిర్మాణం ద్వారానే సంస్థ బలోపేతం సాధ్యమవుతుంది, సంస్థ బలోపేతం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమవుతుంది అనే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువెళ్లడం ప్రతి కార్యకర్త యొక్క ముఖ్య బాధ్యత. దేశభక్తి, సేవా భావం, మరియు సిద్ధాంతాల పట్ల అంకితభావంతో ప్రతి కార్యకర్త సమాజంలో మార్పుకు దారితీసే నాయకుడిగా ఎదిగి, సంస్థను మరింత బలోపేతం చేసి దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలు ఘనతలపై చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అందులో భాగంగా ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్,రామ మందిరం, స్టజికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్, కరోనా వ్యాక్సిన్, ఉచిత బియ్యం, సిసి రోడ్, డ్రైనేజీలు, టాయిలెట్స్, అంగన్వాడికి ఇచ్చే నిధులు, ముద్ర లోన్స్, విశ్వకర్మ లోన్స్, రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పీఎం కిసాన్, దేశ భద్రత విషయంలో రాజీలేని,పోరాటం అలాగే కేంద్రం ప్రభుత్వం చేసే పనిలో వివరించి పూర్తిగా ప్రజలకు తెలిపిన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనికే శశికుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవరెడ్డి గారు ఐజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు ఈసీ ఆంజనేయులు మల్లేష్, తిమ్మాజిపల్లి నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్, మండల నాయకులు గోవిందరాజులు, తిరుపతి, భీమన్న రమేష్ బాబు,మహేష్ మద్దిలేటి , నవీన్ తిరుమలేష్ మహేష్, సత్యనారాయణ, అంజి, దేవేంద్ర, రుక్కుమన, తదితరులు పాల్గొన్నారు

# తన స్నేహితుడితో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి

**- గత అయిదు సంవత్సరాలుగా మజ్జిగ కేంద్రం ఏర్పాటు.**

**-బాటసారులకు మజ్జిగతో దాహార్తిని తీరుస్తున్న సిద్దు రెడ్డి.**

**-ప్రతిరోజు రూ 30 వేల ఖర్చుతో మజ్జిగా సరఫరా.**

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 25 తెలంగాణ పత్రిక.





శంషాబాద్ పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా మజ్జిగతో బాటసారిలకు దాహార్తిని తీరుస్తున్న సిద్దు రెడ్డి ఈ సంవత్సరం కూడా శంషాబాద్ పట్టణంలోని షాద్నగర్ వైపు వెళ్లే బస్టాప్ వద్ద మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తన చిన్ననాటి స్నేహితుడు బాలరాజ్ తో ఈ మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇంకా నాణ్యమైన మజ్జిగను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 7వేల నుండి 9వేల మంది బాటసారులు మజ్జిగ త్రాగానున్నట్లు తెలిపారు. అనేక సేవ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన కందకట్ల సిద్దు రెడ్డి మరోసారి శంషాబాద్ పట్టణంలో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు శంషాబాద్ పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. సందర్భంగా సామాజికవేత్త కందకట్ల సిద్ది రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా శంషాబాద్ లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ ఎండల నేపథ్యంలో ఉద్యోగస్తులు విద్యార్థులు బాటసారులు మజ్జిగను త్రాగి వెళ్లాలని సూచించారు. మజ్జిగ కేంద్రంలో రుచికరమైన నాణ్యమైన మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మాతృమూర్తి భారతమ్మ స్నేహితులు ఇంద్రసేన బాలరాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంత..?

**-కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి**

కామారెడ్డి, మార్చ్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంత అనేది చెప్పాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సెషన్ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా 'డబుల్' ఇళ్లు అధ్వానండబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై తాను గత రెండు సెషన్లలో రెండు ప్రశ్నలు అడిగానని కేవీఆర్ అన్నారు. అందులో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానమిస్తూ డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో వసతులు కల్పిస్తామన్నారని తెలిపారన్నారు. అయితే డబుల్ ఇళ్లు బీటలు వారాయని, అద్దాలు పగిలిపోయాయని, అసాంఘిక కార్యకలాపాల కు అడ్డాగా మారుతున్నాయని వివరించారు. ఈ సమయంలో ఇంకా ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే నష్టమన్నారు. ప్రస్తుతం ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో త్వరగా పనులు పూర్తి అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ప్రస్తుతం డబుల్ ఇళ్ల స్థానంలో 'ఇందిరమ్మ ఇళు ్ల' కొనసాగుతున్నాయని తెలిపారు.

# టీ గ్రిల్ జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 25 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పుప్పాలగూడ పరిధి టీ గ్రిల్ జంక్షన్ వద్ద బుధవారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీ గ్రిల్ జంక్షన్ దగ్గర భద్ర అనే వ్యక్తి పంచార్ షాప్ వద్ద త్రాగు నీరు ఇచ్చి తిరిగి వాహనంలో బయలుదేరి వెళుతుండగా గచ్చిబౌలి నుండి కోక పేట వైపు వెళ్తున్న వాటర్ ట్యాంకర్ అతివేగంగా వచ్చి భద్ర ఉన్న వాహనాన్ని ఢీకొనడంతో భద్రకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో మరో కారుని కూడ వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టింది ఘటనలో కొంత కారు ధ్వంసం అయింది . సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు

-సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక అందచేత.



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 25 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పరిధిలో అమ్మపల్లి సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, కార్తీక్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు . ఈ సందర్భంగా నర్కుడ గ్రామ పెద్దలు, అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పాపన్నపేట మండలంలోని గాంధారిపల్లిలో అక్రమ ఇసుక నిల్వలు సీజ్




పాపన్నపేట, ప్రతినిధి మార్చి 25:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం గాంధారిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 30 ట్రాక్టర్ల ఇసుకను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆర్ఐ సత్తు స్వామి, మంజుల క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి 3 ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ SA సంపత్ కుమార్ ని కలసిన

-జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మహ్మద్ సిరాజ్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

మనపాడు మండల వివిధ గ్రామాల సర్పంచులు ఈరోజు హైదరాబాద్ లోని సంపత్ కుమార్ గారి వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించడం జరిగినది. మనవపాడు మండలంలోని వివిధ గ్రామాల సమస్యల గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మానవపాడు సర్పంచ్ ప్రసాద్, రాజేష్ , సంజన్న , హుస్సేన్ , రజాక్, వజ్రా ,లింగేశ్వర్, రత్న కుమార్ , భీమరాజ్ పాల్గొనడం జరిగినది

## సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలి

-వార్డు సభ్యుల శిక్షణలో ఎంపీడీఓ సూచన.

రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



వార్డు సభ్యులు ఐదు సంవత్సరాలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంత చిత్తశుద్ధితో పని చేయగలుగుతారో వారికి మరోసారి అవకాశం ఉంటుందని అన్నారు మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి.గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ హాజరయ్యి,వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పోల్కని గుట్ట తండా,పుట్టవోని గూడ,సంతాపూర్,తిమ్మిది రేకుల,పోమాల్ పల్లి, వేముల నర్వ, తర్పు గడ్డ తండా,సుందరా పూర్,సంగెం,గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు...

# వైభవంగా ప్రారంభమైన 'పెద్దమ్మ జాతర'

భిక్కనూరు మార్చి 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రమైన భిక్కనూరులో ఆధ్యాత్మిక సందడి మొదలైంది. ఈ ప్రాంతంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావించే 'పెద్దమ్మ తల్లి జాతర' బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏటా నిర్వహించే ఈ ఉత్సవం భిక్కనూరు ప్రజలకు అతిపెద్ద పండుగ కావడంతో, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

**కన్నుల పండుగగా అమ్మవారి బోనాలు**

జాతరలో ప్రధాన ఘట్టమైన బోనాల ఉత్సవం భక్తుల కోలాహలం మధ్య సాగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను (బోనాలను) తలపై ధరించి, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. రంగురంగుల వస్త్రధారణతో, పసుపు కుంకుమలతో ముస్తాబైన మహిళల బోనాల ప్రదర్శన చూపరులకు కన్నుల పండుగగా నిలిచింది. భక్తులందరూ తమ మొక్కులు చెల్లించుకుంటూ, అమ్మవారి కృప కోసం ప్రార్థించారు.

**నాలుగు రోజుల పాటు ఉత్సవాల సందడి**





దాదాపు నాలుగు రోజుల పాటు సాగే ఈ జాతర ఉత్సవాలు భిక్కనూరు గ్రామాన్ని కళకళలాడేలా చేస్తున్నాయి. ఈ నాలుగు రోజుల్లో: మొదటి రోజు: ధ్వజారోహణం మరియు జాతర ప్రారంభం. బోనాల సమర్పణ: గ్రామస్థులు మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల తాకిడి. సాంస్కృతిక కార్యక్రమాలు: గ్రామంలో భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు. ముగింపు: అమ్మవారి వీడ్కోలు ఉత్సవం మరియు శాంతి పూజలు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం ఈ జాతర కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, స్థానిక వ్యాపారులకు కూడా పెద్ద ఆసరాగా నిలుస్తోంది. జాతర సందర్భంగా వెలిసిన రంగులరాట్నాలు, తినుబండారాల దుకాణాలు, బొమ్మల కొట్లు పిల్లలను, పెద్దలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు తరలి రావడంతో ప్రతి ఇల్లు చుట్టాలతో కిటకిటలాడుతోంది. విశ్లేషణ: పెద్దమ్మ జాతర భిక్కనూరు సంస్కృతికి మరియు ఐక్యతకు నిలువుటద్దం. కులమతాలకు అతీతంగా గ్రామస్థులందరూ ఏకమై జరుపుకునే ఈ ఉత్సవం, గ్రామీణ సంప్రదాయాలను భావితరాలకు అందిస్తోంది. అమ్మవారిపై ఉన్న అచంచలమైన విశ్వాసమే ఈ జాతరను ఏటా ఇంత ఘనంగా నిర్వహించేలా చేస్తోంది.

## గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఎం.పి.పి.ఎస్ మైలారం విద్యార్థుల మెరుపు ప్రదర్శన

-సెట్ ఫలితాల్లో సీట్లు సాధించి పాఠశాలకు ఖ్యాతి తెచ్చిన విద్యార్థులు

పాలకుర్తి, మార్చి 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

ఇటీవల విడుదలైన గురుకుల సెట్ ఫలితాల్లో మైలారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం విశేషం. గ్రామీణ నేపథ్యంలోనూ తమ ప్రతిభను చాటుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కఠినంగా శ్రమించి ఈ ఫలితాలను సాధించారని ప్రధానోపాధ్యాయురాలు అజీమున్నీసా బేగం తెలిపారు. తక్కువ వనరులతోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ప్రతిరోజూ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం, పునశ్చరణ పరీక్షలు పెట్టడం వంటి చర్యలు విజయానికి దోహదపడ్డాయని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పాత్రను ప్రత్యేకంగా అభినందించిన ఆమె, సమష్టి కృషి, నిరంతర పర్యవేక్షణ వల్లే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులలో పోటీ భావన పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.విద్యార్థులు కూడా తమ విజయానికి గురువుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాఠశాలపై




ప్రశంసలు కురిపిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని అన్నారు. ఈ విజయంతో మైలారం పాఠశాల మరింత గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అపిటోరియా ఫార్మాలో ఘనంగా 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు

కుత్బుల్లాపూర్ /మార్చి/ 25 తెలంగాణ పత్రిక):

ఐడీఏ పాశమైలారంలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (యూనిట్-5)లో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం మార్చి 24, 2026 నాడు అత్యంత ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా ప్రమాణాల విషయంలో అపిటోరియా యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఏదైనా పని గురించి సరైన అవగాహన లేనప్పుడు



సొంత నిర్ణయాలు తీసుకోవద్దు. అర్థం కాని పనిని వెంటనే సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకోవాలి. అవగాహన లేని పనులకు దూరంగా ఉండటమే ప్రాణ రక్షణకు మార్గం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైట్ హెడ్ (వైస్ ప్రెసిడెంట్ – ఆపరేషన్స్) నాగ శేషయ్య, కార్పొరేట్ ఈహెచ్ఎస్ హెడ్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్) శ్రీ తపస్ సాహా, క్లస్టర్ ఈహెచ్ఎస్ హెడ్ (జనరల్ మేనేజర్) అమర్



కుడాలే ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ భద్రతా పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో కంపెనీ ఉద్యోగులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా లక్ష్మీ అలివేలుమంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారం,కళ్యాణ మహోత్సవ వేడుకలు

-హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,సర్పంచులు.

రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ఆలయాల అభివృద్ధి కి నా వంతు సహకారం ఉంటుందని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం దేవుని గుడి తండాలో శ్రీ లక్ష్మీ అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారం, కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఆలయాలు హిందూవుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని, సనాతన ధర్మాన్ని పాటిస్తూ, దేవాలయాల ప్రతిష్టను కాపాడాలని కోరారు.



భవిష్యత్తులో అన్ని ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, దేవునిగుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,



ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్, జ్యోతి నరేందర్ రెడ్డి, నాయకులు బద్రునాయక్, నరేందర్, రామకృష్ణ హన్మంత్, శ్రీను, రతన్, దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## కట్ట మైసమ్మ దేవాలయానికి భారీ విరాళం

-రెండు లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందజేసిన జిటి సంతోష్.

-అమ్మ ఆశీర్వాదంతోనే అనుకున్న పని జరిగింది: జిటి సంతోష్.

రంగారెడ్డి,మార్చి 25(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వ వార్డులో గల కట్ట మైసమ్మ దేవాలయ అభివృద్ధి కోసం జిటి సంతోష్ తన వంతు సహాయంగా భారీ విరాళం రెండు లక్షల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా దాత సంతోష్ మాట్లాడుతూ.....మైసమ్మ వారి ఆశీర్వాదంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న క్లిష్టమైన పని పూర్తి అవ్వడంతో తన సంతోషం మేరకు దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రెండు లక్షల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.దేవాలయ కమిటీ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్ మాట్లాడుతూ... కొలిచిన వారికి,ఆపదలో ఉన్న వారికి అమ్మవారు ఎల్లప్పుడూ వారి వెంట ఉండి ఆపదలను తొలగిస్తూ అనుకున్న పనులు సకాలంలో పూర్తయ్యేలా భక్తులను ఆశీర్వదిస్తుందని,చాలామంది భక్తులు ఇక్కడి అమ్మవారిని దర్శించి పూజించన అనంతరం శుభం జరిగిందని అలాగే ఇక్కడ దేవాలయ అభివృద్ధికి ధనం రూపేనా, కానుకల రూపేనా సహాయ సహకారాలు అందిస్తున్న



దాతలకు, వారి కుటుంబాలకు సకల శుభాలు, ఐశ్వర్యాలు కలగాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విరాళ ధాత జి.టి.సంతోష్ తో పాటు దేవాలయ కమిటీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కమిటీ సభ్యులు రమేష్ నాయి, సురేష్ నాయి, అందె జంగరాజు, శ్రీకాంత్ గౌడ్ సంగమేష్ తరుణ్ శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు...